



www.aksharamtelugudaily.com

# సుఖ అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

సోమవారం 16 జూన్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 85 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## నేడు ఏసీబీ విచారణకు కేటీఆర్



## విద్యా రంగాన్ని ఆధునీకరించేందుకు ప్రభుత్వ

# నూతన అడుగు

## 6 ప్రముఖ సంస్థలతో ఒప్పందం



**హైదరాబాద్, జూన్ 15:** రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అత్యాధునిక సాంకేతిక బోధన సేవలను ఉచితంగా అందించేందుకు భారీ స్థాయిలో చర్యలు చేపట్టింది. ఈ లక్ష్యంతో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతి పొందిన 6 ప్రముఖ సంస్థలతో అవగాహన ఒప్పందాలు (%వీశీఖం%) కుదుర్చుకుంది. ముఖ్యమంత్రి సమక్షంలో అవగాహన ఒప్పందాలు విద్యా రంగంలో విశేష సేవలు అందిస్తున్న స్వచ్ఛంద సంస్థలతో రాష్ట్ర విద్యా శాఖ అధికారులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో అవగాహన ఒప్పందాలను కుదుర్చుకున్నారు. ఈ భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక %జు.ుఎవఎ% వనరులు అందుబాటులోకి రానున్నాయి.

భాగస్వామి సంస్థల వివరాలు

ఎక్‌స్టెప్ ఫౌండేషన్ (రోహిణి నందన్ నీలేకని)ప్రజ్వల ఫౌండేషన్ (డా. సునీతా కృష్ణన్) ఫిజిక్స్ వాలా (అలక్ పాండే)ఖాన్ అకాడమీపైజామ్ ఫౌండేషన్ (షోయబ్దార్) ఎడ్యుకేట్ గర్ల్స్ (సఫీనా హుస్సేన్)ఈ సంస్థల భాగస్వామ్యం రాష్ట్ర విద్యా వ్యవస్థలో ప్రమాణాలు పెంచే దిశగా అడుగు వేస్తోంది. కాగా, ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు కే. కేశవరావు, విద్యాశాఖ ఉన్నతాధికారులు, ఆయా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కేదార్‌నాథ్‌లో కూలిన

# హెలికాప్టర్

ఏడుగురి దుర్మరణం మృతుల్లో రెండేళ్ల చిన్నారి కూడా..

గాల్లోకి ఎగిరిన కాసేపటికే కూలిన వైనం

ప్రతికూల వాతావరణం వల్లే ప్రమాదం?



రుద్రప్రయాగ్(ఉత్తరాఖండ్), జూన్ 15: ఎయిరిండియా విమాన ప్రమాదం ఘటన నుంచి ఇంకా తేరుకోకముందే మరో ఘోర ప్రమాదం జరిగింది. చార్‌ధామ్ యాత్రికులు ప్రయాణిస్తున్న ఓ ప్రైవేటు హెలికాప్టర్ ఉత్తరాఖండ్‌లోని కేదార్‌నాథ్ సమీపంలో ఆదివారం తెల్లవారుజామున కూలిపోయింది. ఈ ప్రమాదంలో రెండేళ్ల చిన్నారి సహా ఏడుగురు దుర్మరణం చెందారు. మృతులు మహారాష్ట్ర, రాజస్థాన్, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు చెందినవారు. అధికారుల కథనం ప్రకారం.. ఆర్యన్ ఏవియేషన్ సంస్థకు చెందిన బెల్ 407 హెలికాప్టర్.. ఆరుగురు యాత్రికులు, పైలట్ సహా ఏడుగురితో ఆదివారం ఉదయం 5:10 గంటలకు గుప్తకాశి నుంచి బయలుదేరి 5:18 గంటలకు కేదార్‌నాథ్ చేరుకుంది. అక్కడి నుంచి 5:19 గంటలకు తిరుగు ప్రయాణమైన హెలికాప్టర్ 5:20 నిమిషాలప్పుడు గౌరీకుండ్ సమీపంలోని అడవిలో కూలిపోయింది. దీంతో హెలికాప్టర్‌లో ఉన్న పైలట్ రాజీవ్ సింగ్ చౌహాన్(39), బద్రీనాథ్, కేదార్‌నాథ్ ఆలయ కమిటీ సభ్యుడు విక్రమ్ సింగ్ రావత్, మహారాష్ట్రకు చెందిన రాజ్‌కుమార్ జైస్వాల్, శ్రద్ధ దంపతులు వారి కుమార్తె కాశీ(2), ఉత్తరప్రదేశ్‌కు చెందిన

## విహారయాత్ర విషాదాంతం

బాసర వద్ద గోదావరిలో మునిగి ఐదుగురు యువకుల మృతి

అంతా హైదరాబాద్ వాసులు, బంధువులు

వారిలో ముగ్గురు సొంత అన్నదమ్ములు



బాసర, జీడిమెట్ల, కుత్బుల్లాపూర్, చాదర్‌ఘాట్, జూన్ 15 : నిర్మల్ జిల్లా బాసరలోని గోదావరి నది తీరంలో ఆదివారం ఘోరం జరిగింది. గోదావరి నదిలో స్నానానికి దిగి గల్లంతై హైదరాబాద్‌కు చెందిన ముగ్గురు అన్నదమ్ములు సహా ఐదుగు రు యువకులు చనిపోయారు. మృతులంతా బంధువులు కాగా.. తల్లిదండ్రులు, సన్నిహితులు చూస్తుండగానే వారంతా ప్రాణాలు కోల్పోయారు.

## ఆరోగ్యం క్షీణించడంతో మళ్లీ ఆసుపత్రిలో చేరిన సోనియా గాంధీ



న్యూఢిల్లీ : కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ ఆరోగ్యం క్షీణించింది. కడుపు సంబంధిత సమస్యల కారణంగా ఆదివారం రాత్రి ఆమెను ఢిల్లీలోని సర్ గంగా రామ్ ఆసుపత్రిలో చేర్పించారు. ప్రస్తుతం గ్యాస్ట్రో ఎంటరాలజీ విభాగంలోని వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు. తన పరిస్థితి ప్రస్తుతం స్థిరంగా ఉందని చెబుతున్నారు. జూన్ 7న, సోనియా సాధారణ చెకప్ కోసం సిమ్లాలోని ఇందిరా గాంధీ మెడికల్ కాలేజీకి కూడా వెళ్లారు. అంతకుముందు, ఫిబ్రవరి 2025లో




మరింత విస్తరిస్తున్న ఇరాన్-ఇజ్రాయెల్ పోరు

టెహ్రాన్‌లో కారు బాంబులు.. ఆరుగురు అణు శాస్త్రవేత్తల మృతి

తాజాగా మరో ఇంధన కేంద్రంపై ఇజ్రాయెల్ దాడులు

ఇరాన్‌లోని అతిపెద్ద ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల ప్రాంగణంపైనా..

టెహ్రాన్‌లో రక్షణశాఖ ఆఫీసు, పోలీస్ హెడ్‌క్వార్టర్స్ ధ్వంసం

ఇజ్రాయెల్‌పైకి ఎయిర్‌డిఫెన్స్ కన్నుగప్పి హైపర్‌సోనిక్ క్షిపణులు

అతిపెద్ద సైంటిఫిక్ కమ్యూనిటీకి ఆ సంస్థ ఆవాసం

80 లక్ష్యాలపై ఇజ్రాయెల్ దాడి.. 128 మంది మృతి

టెల్‌అవీవ్ శివార్లలో విధ్వంసం.. 10 మంది దుర్మరణం

ఇజ్రాయెల్‌కు మద్దతుగా పశ్చిమాసియాకు బ్రిటన్ సేనలు

మా బేస్‌లపై దాడి చేస్తే ఇరాన్‌కు మూల్యం తప్పదు: ట్రంప్

టెల్‌అవీవ్/టెహ్రాన్/దుబాయ్, జూన్ 15: ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య యుద్ధం ముదురుతుండడంతో పశ్చిమాసియా భగ్గుమంటోంది. ఇజ్రాయెల్‌కు మద్దతుగా బ్రిటన్ తన సేనలను పశ్చిమాసియాకు తరలిస్తుండగా.. ఇరాక్‌లోని తమ సైనిక బేస్‌లపై దాడులు చేస్తే, ఇరాన్ మూల్యం చెల్లించుకోక తప్పదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. భారత్-పాకిస్తాన్ మాదిరిగా ఇరాన్-ఇజ్రాయెల్ కలిసి చర్చలు జరిపి, యుద్ధాన్ని ఆపాలని పిలుపునిచ్చారు. అటు ఇరాన్‌కు పాకిస్తాన్, తుర్కియే మద్దతిస్తుండగా.. మరికొన్ని ఇస్లామిక్ దేశాలు అండగా నిలవాలని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ పిలుపునిచ్చారు. ఇలా ఇరాన్-ఇజ్రాయెల్‌కు వేర్వేరు దేశాల మద్దతు పెరుగుతుండడంతో.. ఉద్రిక్తతలు మరింత విస్తరించే ప్రమాదాలున్నాయి. మూడో రోజూ ఇరాన్‌కు నష్టాలు

మొదటి రోజు ఇరాన్ క్షిపణి కేంద్రాలు,

# యుద్ధ బీభత్సం

అణు స్థావరాలు, మిలటరీ అధికారులనే లక్ష్యంగా చేసుకుని క్షిపణి, డ్రోన్ దాడులు చేయగా.. శనివారం నుంచి ఆర్థిక మూలాలపై విరుచుకుపడుతోంది. బుషెహర్‌లోని అతిపెద్ద న్యాచురల్ గ్యాస్ క్షేత్రం(సౌత్ పార్స్), చమురు శుద్ధి కేంద్రంపై శనివారం రాత్రి దాడులు జరపగా.. ఆదివారం కూడా అక్కడ మంటలు ఎగిసిపడుతున్నాయి. టెహ్రాన్ సమీపంలోని మరో ఇంధన కేంద్రంపై ఆదివారం ఉదయం దాడి జరిగింది. ఈ చమురు క్షేత్రాలు సైన్యం కోసం పనిచేస్తుండడం వల్లే.. తాము వాటిని టార్గెట్‌గా చేసుకున్నామని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ప్రకటించారు. టెహ్రాన్ సమీపంలోని షిరాజ్‌లో ఉన్న అతిపెద్ద ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల పారిశ్రామిక ప్రాంతంపైనా ఇజ్రాయెల్ బాలిస్టిక్ క్షిపణులతో విరుచుకుపడింది. ఇక్కడ ఇరాన్ సైన్యం భారీగా ఆయుధాలను నిల్వచేసినట్లు ఇజ్రాయెల్ చెబుతోంది. ఇరాన్‌లోని మషాద్(ఇజ్రాయెల్ నుంచి 2,300 కిలోమీటర్ల దూరం)లో ఉన్న వైమానిక స్థావరంలో నిలిపి ఉన్న ఫైటర్ జెట్ల రీఫ్యూయలింగ్ విమానాన్ని ఆదివారం సాయంత్రం బాలిస్టిక్ క్షిపణితో కూల్చివేసినట్లు వివరించింది. టెహ్రాన్‌లోని రక్షణశాఖ కార్యాలయాన్ని కూడా ధ్వంసం చేసినట్లు తెలిపింది. ఈ దాడుల్లో ఐఆర్‌జీసీ ఇంటెలిజెన్స్ డైరెక్టరేట్ చీఫ్ మహమ్మద్ కజేమీ, డిప్యూటీ చీఫ్ హసన్ మొహాఖ్ చనిపోయినట్లు ఇజ్రాయెల్ ప్రధానిని ఉటంకిస్తూ ఫాక్స్‌న్యూస్ ఓ కథనాన్ని ప్రసారం చేసింది. “ఇక ఇప్పట్లో ఇరాన్ అణుశుద్ధి కార్యక్రమాలు జరపలేదు. ఆ విధంగా అక్కడి అణుస్థావరాలను నాశనం చేశాం. ఖమేనీతో సహా.. మా టార్గెట్ పరిధిలో ఉన్నారు” అని ఐడీఎఫ్‌కు చెందిన ఓ సీనియర్ అధికారిని ఉటంకిస్తూ ‘వాల్ స్ట్రీట్ జర్నల్’ ఓ కథనాన్ని ప్రచురించింది. శనివారం సాయంత్రం నుంచి ఇజ్రాయెల్ దాడులు ముమ్మరమయ్యాయి. గడిచిన మూడు రోజుల్లో ఇరాన్ వ్యాప్తంగా 406 మరణాలు నమోదవ్వగా.. 654 మంది క్షతగాత్రులైనట్లు మానవహక్కుల సంస్థలు ప్రకటించాయి. ఆదివారం ఒక్కరోజే 128 మంది మృతిచెందినట్లు తెలిపాయి.

పేలిన కారు బాంబులు

ఇజ్రాయెల్ నిఘా సంస్థ మొస్సాద్ లెబనాన్‌లో హిజ్బుల్లా నేతలనే లక్ష్యంగా చేసుకుని పేజర్, వాకీటాకీ బాంబులను పేల్చిన విషయం తెలిసిందే..! శనివారం సాయంత్రం ఇరాన్‌లోనూ అలాంటి దాడులే చేసింది. ఏకకాలంలో పలు కారు బాంబులను పేల్చి, ఆరుగురు అణు శాస్త్రవేత్తలను మట్టుబెట్టినట్లు ఇజ్రాయెల్ మీడియా.. ఐదు కారుబాంబులు నమోదైనట్లు ఇరాన్ వార్తాసంస్థలు పేర్కొన్నాయి. తాజా మరణాలతో.. మొత్తం 14 మంది అణు శాస్త్రవేత్తలు కన్నుమూసిన విషయాన్ని రాయిటర్స్, అరబ్ మీడియా నిర్ధారించాయి. తాజా దాడుల్లో అణుశాస్త్రవేత్త అలీ బకావీ, ఆయన కుటుంబం కూడా మృతిచెంది ఉంటారని ఇరాన్ అధికారిక వార్తాసంస్థ ఐఆర్ఎన్ఏ తెలిపింది.

ఇజ్రాయెల్‌లో 10 మంది మృతి

ఇరాన్ తొలిసారి తన అమ్ముల పొదిలోని భీకర అస్త్రాన్ని ఇజ్రాయెల్‌పై ప్రయోగించింది. ‘హజ్ ఖాసీం’ బాలిస్టిక్ మిసైల్ కారణంగా టెల్‌అవీవ్ శివార్లలోని పలు పట్టణాలు రూపురేఖలను కోల్పోయాయి. హజ్ ఖాసీంను గగనతల రక్షణ వ్యవస్థలు గుర్తించలేవని ఇరాన్ విదేశాంగ శాఖ అధికారి అబ్బాస్ అరాగ్చి వెల్లడించారు. ఈ క్షిపణి దాడులతో టెల్‌అవీవ్ శివార్లలోని బ్యాట్‌యామ్, గుష్‌డాన్, షెఫెలా, తామ్రా పట్టణాల్లో భారీ ఆస్తినష్టం సంభవించగా.. ఆదివారం ఒక్కరోజే నలుగురు చిన్నారులు సహా.. 10 మంది మృతిచెందారు. ఇజ్రాయెల్ తమ న్యూక్లియర్ సైంటిస్టులను మట్టుబెట్టిన నేపథ్యంలో ఇరాన్ ప్రతీకార దాడికి దిగింది. ఇజ్రాయెల్‌లోని అతిపెద్ద సైంటిఫిక్ కమ్యూనిటీ (శాస్త్రవేత్తలు, పరిశోధనలకు ఆవాసం) అయిన వైజ్‌బన్ ఇన్‌స్టిట్యూట్‌పై డ్రోన్ దాడులు జరిగాయి. అప్పటికే శాస్త్రవేత్తలు, వారి కుటుంబాలు బంకర్లలో ఉండడం వల్ల ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని స్థానిక అధికారులు తెలిపారు. “ఇరాన్ వద్ద ఇలాంటి(హజ్‌ఖాసీం) క్షిపణులు వేలల్లో ఉంటే.. ఈ రోజు ఏం జరిగేదో ఆలోచించండి. అది ఇజ్రాయెల్ అస్తిత్వానికే ముప్పు అందుకే ఇరాన్ క్షిపణి కేంద్రాలను టార్గెట్‌గా చేసుకున్నాం” అని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు బాట్‌యామ్‌లో కూలిన భవనాలను పరిశీలిస్తున్న సందర్భంగా వ్యాఖ్యానించారు. కాగా.. ఇరాన్ గగనతల రక్షణ వ్యవస్థలను దాదాపుగా ధ్వంసం చేశామని, ఇప్పుడు ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు ఆ దేశ గగనతలంలోకి ప్రవేశించగలవని ఐడీఎఫ్ వాయుసేన ప్రకటించింది.

ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరికలు

ఇరాక్‌లోని అమెరికా స్థావరాలపై ఇరాన్ దాడులు చేయడంతో ట్రంప్ సీరియస్ అయ్యారు. మరోమారు అమెరికా సైన్యం స్థావరాలపై దాడులు జరిగితే.. ఇరాన్ భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని, టెహ్రాన్ రూపురేఖలను కోల్పోతుందని ఆయన హెచ్చరించారు. భారత్-పాకిస్థాన్ మాదిరిగా.. ఇజ్రాయెల్-ఇరాన్ కూడా శాంతి చర్చలు జరిపి, యుద్ధాన్ని విరమించుకోవాలని సూచించారు.కాగా, అమెరికా, ఇరాన్ మధ్య ఆదివారం జరగాల్సిన అణు చర్చలు రద్దయ్యాయి. ఇజ్రాయెల్ భీకర దాడుల నేపథ్యంలో.. ఆ దేశానికి అమెరికా సహకరిస్తోందని ఇరాన్ ఆరోపిస్తూ.. “ఈ పరిస్థితుల్లో చర్చలకు అర్థం లేదు” అంటూ ఓ ప్రకటన చేసింది. మరోవైపు, ఇరాన్ సుప్రీం లీడర్ అలీ ఖమేనీని అంతమొందించేందుకు ఇజ్రాయెల్ ప్రణాళిక రూపొందించిందని, తాను ఆ చర్యను అడ్డుకున్నానని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు రాయిటర్స్ ఓ కథనాన్ని ప్రచురించింది. అయితే దీన్ని నెతన్యాహు ఖండించారు.

ఇజ్రాయెల్ ఆపితే.. మేమూ ఆపుతాం: ఇరాన్

ఇజ్రాయెల్ ముప్పేట దాడులతో ఇరాన్ వెనక్కి తగ్గింది. “ఇజ్రాయెల్ మాపై దాడులను ఆపితే.. మేము కూడా ప్రతీకార దాడులను నిలిపివేస్తాం” అని ఇరాన్ విదేశాంగ శాఖ అధికారి అబ్బాస్ అరాగ్చి వ్యాఖ్యానించారు. ఈ ప్రకటన వచ్చాక కూడా ఇజ్రాయెల్ నుంచి స్పందన లేకపోవడంతో.. ఇరాన్ తన ‘ఆపరేషన్ సాధిక్ ప్రామిస-3’ని ఆదివారం రాత్రి ప్రారంభించింది. ఇజ్రాయెల్‌పైకి బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగిస్తున్న దృశ్యాలను మీడియాకు విడుదల చేసింది. అదే సమయంలో.. అంతర్జాతీయ అణుశక్తి సంస్థ(ఐఏఈఏ)తో ఇకపై ఎలాంటి సమాచారాన్ని పంచుకోబోమని ప్రకటించింది.

# విహారయాత్ర విషాదాంతం

వివరాలిలా ఉన్నాయి. హైదరాబాద్, చింతల్‌లోని చంద్రానగర్‌కు చెందిన ప్రేమ్‌రామ్ రాథోడ్, సోనీ దంపతులు, వారి పిల్లలు రాకేష్ (20), మదన్ (18), భరత్ (16), దిల్‌సుఖ్‌నగర్‌లో నివాసముండే వారి బంధువులు కలిసి మొత్తం 15మంది ఆదివారం బాసరకు రైలులో వచ్చారు. అమ్మవారిని దర్శించుకునే ముందు వీరం తా గోదావరి నదిలో స్నానానికి వెళ్లారు. అయితే, నదిలో నీటి నిల్వలు తగ్గి అక్కడక్కడ ఇసుక మేటలు తేలాయి. దీంతో రాకేశ్, మదన్, భరత్, రుత్విక్ (22), వినోద్ (19) నాటు పడవలపై నది మధ్యలో ఇసుక మేటలు వేసిన ప్రాంతానికి వెళ్లి స్నానం చేస్తూ గల్లంతయ్యారు. వీరు నీళ్లలో దిగిన చోట లోతును గ్రహించలేక మునిగిపోయారు. గమనించిన కుటుంబసభ్యులు వెంటనే వారిని ఒడ్డుకు చేర్చినా ఫలితం లేకపోయింది. కేసు నమోదు చేసిన పోలీసులు మృతదేహాలను భైంసా ఆస్పత్రికి తరలించారు.

చదువుల్లో మేటి

రాజస్థాన్‌కు చెందిన ప్రేమ్ కుమార్ రాథోడ్ కుటుంబంతో సహా 15ఏళ్ల క్రితం హైదరాబాద్ వలస వచ్చి చింతల్, చంద్రానగర్‌లో కిరాణా హోల్‌సేల్ వ్యాపారం చేస్తున్నారు. వ్యాపారంలో తండ్రికి చేదోడు వాదోడుగా ఉండే ప్రేమ్‌రామ్ రాథోడ్ ముగ్గురు కుమారులు చదువులోనూ రాణిస్తున్నారు. పెద్ద కొడుకు రాకేష్ ఆదివారం విడుదలైన నీట్ ఫలితాల్లో మంచి ర్యాంక్ సాధించాడని స్థానికులు తెలిపారు. రెండో కుమారుడు మదన్ ప్రస్తుతం ఇంటర్ చదువుతుండగా.. మదన్ మెరుగైన విద్యార్థి అని అధ్యాపకులు చెబుతున్నారు. ఇక, ప్రేమ్‌రామ్ చిన్న కొడుకు భరత్.. పదో తరగతిలో 591 మార్కులు సాధించి జిల్లా టాపర్‌గా నిలిచాడని, ఇటీవల ఓ కార్యక్రమం లో సినీ నటుడు బాలకృష్ణ కూడా భరత్‌ను మెచ్చుకున్నారని స్థానికులు వెల్లడించారు. కాగా, అన్నదమ్ము లు ముగ్గురూ మరణించడంతో ప్రేమ్‌రామ్ కుటుం బం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. కాగా, ముసారాంబాగ్ శాలివాహననగర్‌లో ఉండే రుత్విక్... తన అన్న ప్రవీణ్‌తో కలిసి స్థానికంగా కిరాణా వ్యాపారం చేస్తున్నాడు. అన్న, తల్లి, ఇద్దరు చెల్లెల్లు చూస్తుండగానే రుత్విక్ నీటి మునిగి కన్నుమూశాడు.

# పిడుగుపాటు, కరెంటు షాక్‌లతో మరణాలు

న్యూఢిల్లీ, జూన్ 15: భారీ వర్షాల కారణంగా ఆదివారం 24 గంటల వ్యవధిలో దేశ వ్యాప్తంగా 25 మంది మరణించారు. పిడుగుపాటు, కరెంటు షాక్‌లు, నీటిలో మునిగిపోవడం వంటి కారణాలతో ప్రాణాలు కోల్పోయారు. ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, గుజరాత్, మహారాష్ట్ర, హిమాచల్ ప్రదేశ్‌ల్లో ఈ దుర్ఘటనలు చోటు చేసుకున్నాయి. ఉత్తరప్రదేశ్‌లోని బల్లియా జిల్లాలో పిడుగు పడి 13 ఏళ్ల బాలిక మరణించింది. బిజ్నోర్ జిల్లాలో మరో బాలిక వర్షం నీటిలో స్నానం చేస్తుండగా, ఆకస్మికంగా డ్రెయిన్ పొంగడంతో అందులో కొట్టుకుపోయింది. యమునానగర్ జిల్లా సోన్‌బర్సా గ్రామం లో అర్ధరాత్రి పిడుగు పడడంతో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మరణించారు.

గుజరాత్‌లోని రాజ్‌కోట్, పంచమహల్ జిల్లాల్లో ఆకస్మికంగా భారీ వర్షాలు కురిశాయి. రాజ్‌కోట్ జిల్లాలో కరెంటు షాక్ కారణంగా ఒకరు ప్రాణాలు కోల్పోయారు. పంచమహల్ జిల్లాలో పిడుగుపడి ఓ ఇంట్లో మంటలు వ్యాపించాయి. ఎలాంటి నష్టం జరగలేదు. ఢిల్లీలో ఈదురుగాలుల కారణంగా సెల్ టవర్ కూలింది. విద్యుత్తు తీగలపై ఓ చెట్టు కూలడంతో సంభవించిన కరెంట్ షాక్ కారణంగా ఇద్దరు యువకులు ప్రాణాలు కోల్పోయారు. మహారాష్ట్రలో పిడుగులుపడి 8 మంది మరణించారు. హిమాచల్‌ప్రదేశ్‌లో బుధవారం వరకు 40-60 కి.మీ.వేగంతో గాలులు వీస్తాయని, పిడుగులు, ఉరుములు ఉంటాయంటూ అధికారులు ఎల్లో అలెర్ట్ జారీ చేశారు.



# సైప్రస్ చేరిన ప్రధాని మోదీ

నికోసియా, న్యూఢిల్లీ జూన్ 15: ప్రధాని మోదీ రెండు రోజుల పర్యటన నిమిత్తం ఆదివారం సైప్రస్ చేరుకున్నారు. సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలీడెస్ స్వయంగా లర్నాకా అంతర్జాతీయ విమానాశ్రయానికి వచ్చి మోదీకి స్వాగతం పలకడం విశేషం. రెండు దశాబ్దాల అనంతరం భారత ప్రధాని సైప్రస్ సందర్శనకు రావడం ఇదే ప్రథమం. రెండు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, ఇతర రంగాల్లో సంబంధాలు పుంజుకుంటాయని మోదీ ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. ప్రధాని మోదీది చరిత్రాత్మక పర్యటన అంటూ సైప్రస్ అధ్యక్షుడు నికోస్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఈ పర్యటనతో రెండు దేశాల మధ్య కొత్త అధ్యాయం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. సైప్రస్ నుంచి ప్రధాని మోదీ కెనడాలోని కనానస్కిసకు వెళ్లనున్నారు. అక్కడ జీ-7 శిఖరాగ్ర సదస్సులో పాల్గొననున్నారు. అనంతరం క్రొయేషియా



# ఆరోగ్యం క్షీణించడంతో మళ్లీ ఆసుపత్రిలో చేరిన సోనియా గాంధీ

కడుపు సమస్యల కారణంగా సర్ గంగా రామ్ ఆసుపత్రిలో చేర్చారు. ఆమె వయస్సు (78 సంవత్సరాలు) దృష్ట్యా, ఆమె ఆరోగ్య పరీక్షల కోసం ఎప్పటికప్పుడు ఆసుపత్రిని సందర్శిస్తున్నారు.

సిమ్లా పర్యటన సందర్భంగా

సోనియా గాంధీ ఇటీవల సిమ్లాకు వెళ్లారని ఆయా వర్గాలు చెబుతున్నాయి. అక్కడ ఆమెకు అధిక రక్తపోటు సమస్య వచ్చింది. ఆ తర్వాత సోనియా సిమ్లాలోని ఒక ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. పరీక్షలు, చికిత్స తర్వాత, ఆమెను డిశ్చార్జ్ చేయడంతో తిరిగి ఢిల్లీకి వచ్చింది. ఇప్పుడు తాజాగా తనకు కడుపు సంబంధిత సమస్య వచ్చిందని, ఈ కారణంగా మళ్లీ ఢిల్లీలోని ఆసుపత్రిలో చేర్చాల్సి వచ్చిందని ఆయా వర్గాలు చెబుతున్నాయి.

శ్వాసకోశ ఇన్ఫెక్షన్

పార్టీ వర్గాల ప్రకారం 2023లో శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కారణంగా సోనియా గాంధీని సర్ గంగా రామ్ ఆసుపత్రిలో చేర్పించారు. ఆ సమయంలో ఆమెకు చెస్ట్ మెడిసిన్ విభాగంలో చికిత్స అందించారు. వైద్యుల ప్రకారం ఆ సమయంలో శ్వాసకోశ వైరల్ ఇన్ఫెక్షన్ ఉందని తేలింది. చికిత్స కోసం అప్పుడు ఆసుపత్రిలో చేర్పించగా, ఇప్పుడు మరోసారి ఆమె ఆరోగ్యం క్షీణించింది.

# కేదార్‌నాథ్‌లో కూలిన హెలికాప్టర్

వినూద్ దేవి(66) తుష్టీ సింగ్(19) మంటల్లో కాలిపోయి అక్కడికక్కడే మరణించారు. రాజస్థాన్‌లోని జైపూర్‌కు చెందిన పైలట్ రాజ్వీర్ సింగ్ చౌహాన్ 15 ఏళ్లకు పైగా భారత ఆర్మీలో పని చేశారు.

పర్వత ప్రాంతాల్లో హెలికాప్టర్ నడపడంలో ఆయనకు విశేష అనుభవం ఉంది. అయితే, కేదార్‌నాథ్ నుంచి తిరుగు ప్రయాణం అప్పుడు వాతావరణం ఒక్కసారిగా మారిపోయిందని, హెలికాప్టర్‌ను దారి మళ్లించేందుకు పైలట్ ప్రయత్నిస్తుండగానే ప్రమాదం జరిగిందని స్థానిక పర్యాటక శాఖ అధికారులు తెలిపారు. ఈ ఏడాది చార్‌ధామ్ యాత్ర ఏప్రిల్ 30 నుంచి ప్రారంభమవ్వగా.. ఆ తర్వాత ఈ మార్గంలో జరిగిన ఐదో హెలికాప్టర్ ప్రమాదం ఇది. వరుస ప్రమాదాల నేపథ్యంలో ఉత్తరాఖండ్ ప్రభుత్వం చార్‌ధామ్ మార్గంలో సోమవారం వరకు హెలికాప్టర్ సేవలను నిలిపివేసింది. కాగా, మే 8న గంగోత్రిధామ్ వెళుతున్న ఓ హెలికాప్టర్ ఉత్తరకాశీ జిల్లాలో కూలిపోగా.. ప్రమాదంలో ఆరుగురు మరణించారు. మే 12న జరిగిన ఘటనలో సెర్సీ నుంచి బద్రీనాథ్‌కు యాత్రికులతో వస్తున్న ఓ హెలికాప్టర్‌ను ప్రతికూల వాతావరణం వల్ల ఓ పాఠశాల మైదానంలో పైలట్ అత్యవసరంగా ల్యాండ్ చేశారు. మే 17న జరిగిన ఘటనలో రిషికేశ్ ఎయిమ్స్ ఆస్పత్రి హెలికాప్టర్ అంబులెన్స్.. ఉత్తరాఖండ్‌లోని కేదార్‌నాథ్ హెలీప్యాడ్ సమీపంలో కూలిపోయింది. జూన్ 7న కేదార్‌నాథ్ వెళుతున్న ఓ హెలికాప్టర్‌ను సాంకేతిక సమస్యల వల్ల రహదారిపై అత్యవసరంగా ల్యాండ్ చేశారు.

ఎయిరిండియా విమానంలో సాంకేతిక లోపం

ఎయిరిండియాకు చెందిన మరో విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. ఆదివారం ఘజియాబాద్ నుంచి కోల్‌కతా వెళ్లాల్సిన ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ బోయింగ్ ఐఎక్స్ 1511 విమానంలో ఈ లోపం తలెత్తింది. దీంతో రన్‌వే పైనే గంటసేపు నిలిపివేయాల్సి వచ్చింది. లోపాన్ని సరిచేసి విమానం బయలుదేరేటప్పటికి ఏడు గంటలు ఆలస్యమైంది. విమానం బయలుదేరే ముందు సాంకేతిక సమస్య ఉన్నట్లు సిబ్బంది గుర్తించి అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో ఇంజనీరింగ్ సిబ్బంది వచ్చి సమస్యను పరిష్కరించేందుకు గంటల్లో సమయం పట్టింది. దీనిపై ఎయిరిండియా వివరణ ఇచ్చింది. టేకాఫ్‌కు కాసేపు ముందు సాంకేతిక సమస్యను గుర్తించామని, ఆలస్యం కారణంగా ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నామని తెలిపింది. వారి ప్రయాణాన్ని రీషెడ్యూల్ చేసేందుకైనా, టికెట్ సొమ్మును తిరిగి చెల్లించేందుకుకైనా సిద్ధంగా ఉన్నామని పేర్కొంది.

# నేడు ఏసీబీ విచారణకు కేటీఆర్ !

ఫార్ములా-ఈ కార్ రేసింగ్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి ఏసీబీ అధికారుల ఎదుట హాజరవుతున్నారు. రేపు (సోమవారం) ఉదయం 10 గంటలకు బంజారాహిల్స్‌లోని ఏసీబీ కార్యాలయంలో విచారణ జరుగనుంది.

ఉదయం 9 గంటల ప్రాంతంలో కేటీఆర్ తెలంగాణ భవన్‌కి చేరి, అక్కడి నుంచి తన న్యాయవాది రామచంద్రరావుతో కలిసి ఏసీబీ కార్యాలయం వెళ్ళనున్నారు. ఫార్ములా ఈ రేస్ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన ఈ కేసులో ఇప్పటికే కేటీఆర్ ఒకసారి ා జనవరి 9న ා విచారణకు హాజరయ్యారు. ఆ సమయంలో దాదాపు ఆరున్నర గంటల పాటు అధికారులు ఆయనను ప్రశ్నించినట్టు సమాచారం.

ఇదిలా ఉండగా, ఈ కేసుపై బీఆర్ఎస్ పార్టీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తోంది. ఇది పూర్తిగా రాజకీయ ఉద్దేశాలతో జరిగిన చర్యగా పరిగణిస్తున్నామని, దర్యాప్తు పారదర్శకంగా జరగాలని పార్టీ నేతలు డిమాండ్ చేస్తున్నారు.



# గిరిజన హక్కుల సాధనకై ఢిల్లీ స్థాయిలో లడాయికి సిద్ధం..



## లంబాడి హక్కుల పోరాట సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు దాస్ రాం నాయక్..



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 15 (అక్షరంన్యూస్)**

ఖమ్మం జిల్లా కేంద్రంలో ఐఎంఏ హాల్ జరిగిన లంబాడి హక్కుల పోరాట సమితి - నంగారా భేరి.. ఖమ్మం జిల్లా అధ్యక్షులు దశరథ్ నాయక్ అధ్యక్షతన గిరిజన హక్కుల సాధనకై రాష్ట్రస్థాయిలో జరిగిన ఉద్యమ కార్యచరణ సమావేశంలో జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు దాస్ రాం నాయక్ , రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్ , జాతీయ జనరల్ సెక్రెటరీ డాక్టర్ నరేందర్ పవార్ , రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రకాష్ రాథోడ్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసు నాయక్ , రాష్ట్ర కార్యదర్శులు గోవింద్ నాయక్ , కృష్ణ నాయక్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు బాలు నాయక్ , పంతులు నాయక్ , రాష్ట్ర సీనియర్ నాయకులు అజ్మీర సమ్మయ్య లు పాల్గొని మాట్లాడారు . రాష్ట్రకమిటీ తీర్మానం చేస్తున్న ఈక్రింది డిమాండ్స్ లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని లేనిపక్షంలో త్వరలోనే రాష్ట్రస్థాయిలో ఢిల్లీ ఇందిరాపార్క్ వద్ద జాతీయస్థాయిలో జంతర్ మంతర్ వద్ద లక్షలాది గిరిజన ప్రజానీకంతో భారీ ఎత్తున ఉద్యమ కార్యచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు .

రాష్ట్ర కమిటీ తీర్మానించిన డిమాండ్స్ తెలంగాణ లో ప్రభుత్వం నిర్వహించిన కులగణనలో లంబాడీల జనాభా బహిర్గతం చేయాలి , గిరిజనులు సాగు చేస్తున్న పోడు , లావణి భూముల సమస్యలు శాశ్వతంగా పరిష్కరించి వెంటనే పట్టాలు ఇవ్వాలి , తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో లంబాడి సామాజిక వర్గానికి స్థానం కల్పించాలి , గోర్ బోలి భాషను అధికారికంగా గుర్తించి , కేంద్ర ప్రభుత్వం 8వ షెడ్యూల్ లో చేర్చాలి , ఎస్టి ల 10% రిజర్వేషన్ ను కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్ లో చేర్చాలి , ఎస్టి ల రిజర్వేషన్ ను కేంద్ర ప్రభుత్వం 7.5% నుండి 14%నికి పెంచాలి , శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఐచ్చిక సెలవుదినంగా కాకుండా సాధారణ సెలవుదినం గా ప్రకటించాలి , ప్రభుత్వం ద్వారా జారీ చేసిన ట్రైబల్ వెల్ఫేర్ %+.నా.వీం.చీశీ%.18, తేది:16.07.2024 ట్రైబల్ అడ్వైజరీ కమిటీ ద్వారా ఏజెన్సీ ప్రాంతంలో 100% శాతం రిజర్వేషన్ అమలు చేయాలి , మైదాన ప్రాంతంలో ఎస్టి (గిరిజనులు) కోసం

ప్రతి జిల్లా కేంద్రంలో ఐటీడీఏ ఏర్పాటు చేయాలి , నూతనంగా ఏర్పాటైన ఎస్టి తండాల గ్రామపంచాయితీలను రెవెన్యూ పంచాయితీగా గుర్తించాలి , ఎస్టి ల గ్రామపంచాయితీల అభివృద్ధి కోసం ప్రత్యేక బడ్జెట్ ను ఏర్పాటు చేయాలి , ఎస్టి ల కోసం ఏర్పాటు చేసిన సబ్ ప్లాన్ నిధులను గిరిజనుల అభివృద్ధి కోసమే ఖర్చు చేయాలి , ఎస్టి లకోసం కేటాయించబడి పెండింగ్ లో ఉన్న ట్రైకార్ ఋణాలకు తక్షణమే నిధులు విడుదల చేయాలి , నిరుద్యోగులకు ప్రకటించిన జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాల భర్తీ చేయాలి , నిరుద్యోగుల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలి పై డిమాండ్ల సాధనకై గిరిజన ప్రజలు , మేధావులు , విద్యార్థులు, ఉద్యోగులు భారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో జనగాం జిల్లా అధ్యక్షులు వీరేష్ నాయక్ , సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సురేష్ నాయక్ , వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ సూర్య , నల్గొండ జిల్లా అధ్యక్షులు సైదానాయక్ , నీలకంఠం , ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు జంపా నాయక్ , వర్కింగ్ ప్రెసిడెంట్ నందు నాయక్ , కల్లూరు నందు నాయక్ , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శిలు లాలూ నాయక్ , కుషాల్



నాయక్ , నాగేశ్వరరావు నాయక్ , చిన్నారావు నాయక్ , హనుమంతు నాయక్ , ఖమ్మం జిల్లా నాయకులు కోటేష్ నాయక్ , రాంబాబు నాయక్ , త్రివేణి నాయక్ , స్వాతి నాయక్ , లక్ష్మీ నాయక్ , రాములు నాయక్ , సోమన్న నాయక్ , బాలు నాయక్ , శ్రీకాంత్ నాయక్ , గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు .

# ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం..



## వారం రోజుల్లో రైతులకు పూర్తి స్థాయిలో రైతు భరోసా నిధులు జమ.. తిరుమలాయపాలెం మండల పర్యటనలో మంత్రి పొంగులేటి..

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 16 (అక్షరంన్యూస్)**

తిరుమలాయపాలెం : ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. తిరుమలాయపాలెం మండలంలో ఆదివారం పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. బచ్చోడు గ్రామంలో బచ్చోడు నుండి ఉర్లగొండ డొంక వరకు రూ. 3 కోట్ల 15 లక్షలతో, రాజారాం గ్రామంలో రాజారాం నుండి జూపెడ వరకు రూ. 2 కోట్ల 42 లక్షలతో నిర్మించనున్న 2.2 కిలోమీటర్ల పొడవు బీటీ రోడ్డు పనులకు, సోలిపురం గ్రామంలో సోలిపురం నుండి హలావత్ తండా వయా దర్గా వరకు రూ. కోటి 83 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి సోలిపురం గ్రామంలో ఉన్న హజ్రత్ మన్సూర్ షావలి దర్గాను దర్శించుకొని చాదర్ సమర్పించారు. కాకరవాయి గ్రామంలో పీక్యా తండా నుండి కాకరవాయి వరకు రూ. 3 కోట్ల 15 లక్షలతో నిర్మించనున్న 3 కిలో మీటర్ల మేర బీటి రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.... బచ్చోడు నుంచి ఉర్లగొండ డొంక వరకు 3.2 కిలో మీటర్ల మేర రూ. 3 కోట్ల 15 లక్షలతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసుకున్నామని, 4 రోజులలో పని ప్రారంభించి, ప్రస్తుత సీజన్ ముగిసే లోపు బీటీ రోడ్డు నిర్మాణం పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. బచ్చోడు గ్రామంలో ఇప్పటి వరకు రూ. 6 కోట్ల విలువైన అభివృద్ధి పనులు పూర్తి చేసామని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదల ప్రభుత్వం గత పాలకుల సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వస్తున్నామని అన్నారు. 200 యూనిట్ల వరకు పేదలకు ఉచిత గృహ విద్యుత్ సరఫరా, రూ. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు, ఆరోగ్య శ్రీ పథకం పరిమితి రూ. 10 లక్షలకు పెంపు, గురుకులాల్లో డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్ చార్జీలు 200 శాతం పెంపు, సన్న వడ్లకు క్వింటాల్ రూ. 500 రూపాయల బోనస్, ఉగాది నుండి రేషన్ ద్వారా సన్నబియ్యం పంపిణీ, నూతన రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం రైతులకు పెట్టుబడి క్రింద రూ. 10 వేల రూపాయలు అందిస్తే, ఇందిరమ్మ ప్రభుత్వం రూ. 12 వేల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేస్తుందని, రాబోయే వారం రోజుల్లో రైతు భరోసా నిధులు జమ అవుతాయని అన్నారు. మన ఇందిరమ్మ ప్రభుత్వం మొదటి 10 నెలల్లో రూ. 21 వేలకోట్ల రూపాయలు రుణమాఫీ పూర్తి చేశామని అన్నారు. గత ప్రభుత్వం చేసిన భారీ అప్పులను చెల్లిస్తూ పేదల సొంత ఇంటి కల నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేస్తున్నామని అన్నారు. రాబోయే 3 సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని, అర్హులందరికీ దశల వారీగా తప్పనిసరిగా ఇందిరమ్మ ఇల్లు అందుతుందని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి తెలిపారు.




ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, టి.జి.ఎన్.పి.డి.సి.ఎల్. ఎస్ఇ శ్రీనివాసా చారి, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, తిరుమలాయపాలెం మండల ఎంపీడీఓ సిలార్ సాహెబ్, తహసీల్దార్ విల్సన్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన.. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 15 (అక్షరంన్యూస్)**

హైదారాబాద్: జ్యోతిరావు పూలే ప్రజాభవన్ (ప్రగతి భవన్) లో విద్యుత్ ,ఆర్థిక శాఖ %d% ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు పుట్టినరోజు సందర్భంగా మర్యాదపూర్వకంగా కలసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన వ్యవసాయశాఖ వ్యవసాయశాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు

## గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో గంజాయి సేవిస్తున్న..యువతకు ముత్తు పదార్థాల నిషేధంపై అవగాహన కల్పించిన..వైరా ఎస్సై రామారావు





**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్/15 వైరా (అక్షరంన్యూస్)**

గ్రామీణ పట్టణ ప్రాంతాల్లోని చదువుకుంటున్న యువకులు నిషేధిత మత్తు పదార్థాలైన గంజాయిని సేవిస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్సై రామారావు హెచ్చరించారు. ఖమ్మం జిల్లా వైరా పోలీస్ స్టేషన్లో గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో గంజాయి సేవిస్తున్న యువతకు మత్తు పదార్థాల నిషేధంపై ఎస్సై పి. రామారావు అవగాహన కల్పించారు. గ్రామీణ పట్టణ ప్రాంతాలలో ఇంటర్ డిగ్రీ బీటెక్ చదువుకున్న యువకులు నిషేధిత మత్తు పదార్థాలైన గంజాయి. మద్యం ను సేవిస్తూ చెడు వ్యసనాలకు బానిసలు అవుతున్నారని అలాంటి వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. చిన్న వయసులోనే చెడు వ్యసనాలకు బానిస కావటం వలన కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని అన్నారు. విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి సమాజ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 15 /వైరా (అక్షరంన్యూస్)**

వైరా మున్సిపాలిటీ ఏడో వార్డులో డిప్యూటీ సీఎం సొంత నివాస స్థలము యందు పోటు మధు, సరిపుడి కోటేశ్వరరావు, చెరుకూరు శ్రీను, పణితి నాగార్జున, ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.. ఈ కార్యక్రమంలో చెరుకూరు గోపాలరావు , కొండపనేని రవి, పణితి అబ్బాస్, పణితి శేషగిరి, పణితి వంశీతదితరులు పాల్గొన్నారు..

## ఓయూ విద్యార్థి నాయకుడు డాక్టర్ లోకేష్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రజా భవన్ లో ఘనంగా డిప్యూటీ సీఎంమల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు..

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 15 (అక్షరంన్యూస్)

టిపిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ లోకేష్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రజాభవన్లో ఓయూ విద్యార్థులతో కలసి భట్టి విక్రమార్క ముఖచిత్రంతో ఉన్న భారీ కేక్ ను మల్లు భట్టి విక్రమార్క డిప్యూటీ సీఎం కట్ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డాక్టర్ లోకేష్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఆనాడు డిప్యూటీ స్పీకర్ గా ప్రముఖ పాత్ర పోషించి నేడు తెలంగాణ పునర్నిర్మాణంలో ఉప ముఖ్యమంత్రిగా ఆర్థిక మంత్రిగా విద్యుత్తు ప్రణాళిక శాఖ మంత్రి గా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ, సామాజిక తెలంగాణ కోసం పాటుపడుతూ, బడుగు బలహీన వర్గాలు మరియు సబ్బండ వర్గాల కోసం అనునిత్యం ముఖ్యమంత్రి తో చర్చిస్తూ అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశ పెడుతూ యువతకు స్ఫూర్తి ప్రదాతగా నిలుస్తున్న మా గురుతుల్యులు భట్టి విక్రమార్క నిండు నూరేళ్లు మంచి ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నట్లు ఆకాంక్షించారు.



# తెలంగాణ రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి ఘన స్వాగతం









రామగుండం మున్సిపల్ కార్యాలయం ముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ర్యాలీగా బయలుదేరి ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయానికి చేరుకోవడం జరిగింది

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పాటలతో నృత్యలు చేస్తూ జనజాతర మధ్య మంత్రి గారి రాక గోదావరిఖని కి సందడిగా మార్చింది ప్రజల్లో ఉత్సాహం నాయకుడు పై నమ్మకం కనిపించాయి

తెలంగాణ రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తొలిసారి రామగుండంకు విచ్చేసిన సందర్భంగా, స్థానిక ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కార్యకర్తలతో కలిసి, ఆయనకు స్వాగతం తెలియజేశారు మరియు శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ కార్యాలయం నుంచి భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ ఆఫీస్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మంత్రి లక్ష్మణ్ కుమార్ పూలదండలు వేశారు.

అనంతరం ఎమ్మెల్యే కి క్యాంపు కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు.
మంత్రి మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గం తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధికి మరియు అభివృద్ధికి పూర్తిస్థాయిలో సహకరిస్తానని మౌలిక వసతులు మెరుగుదల యువతకు ఉపాధి అవకాశాలు విద్యా ఆరోగ్యారంగంలో సరైన ప్రాణాలిక అమలుతో మేము ముందుకు పోతాము ముఖ్యమంత్రిగా దర్శనంలో అన్ని వర్గాల అభివృద్ధి కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు
లిఈ సందర్భంగా ఎంఎస్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూలి

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో రామగుండం నియోజకవర్గం ప్రత్యేక స్థానం దక్కించుకోవాలని స్థానిక నాయకుల నిబంధన ప్రజల సహకారం ద్వారా మన ప్రాంతం అభివృద్ధి సాధ్యమవుతుంది మన మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ మంత్రిగా బాధ్యతలు చేపట్టి సందర్భంగా మన ప్రాధాన్యతకు నిదర్శనం అని పేర్కొన్నారు



మంత్రి మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గం తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధికి మరియు అభివృద్ధికి పూర్తిస్థాయిలో సహకరిస్తానని మౌలిక వసతులు మెరుగుదల యువతకు ఉపాధి అవకాశాలు విద్యా ఆరోగ్యారంగంలో సరైన ప్రాణాలిక అమలుతో మేము ముందుకు పోతాము ముఖ్యమంత్రిగా దర్శనంలో అన్ని వర్గాల అభివృద్ధి కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ బొంతల రాజేష్ మహంకాళి స్వామి రవికుమార్ ముస్తఫా తిప్పారపు శ్రీనివాస్ నాయకులు మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు అంతర్గాం మండలం మరియు పాలకుర్తి మండలం సీనియర్ మరియు వివిధ విభాగాల అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నిర్ధేశించిన గడువులోగా భూ సమస్యల పరిష్కారం..

**పదేళ్లలో పడ్డ గోసను రెవెన్యూ సదస్సుల్లో ఆవేదనతో రైతులు చెప్పుకుంటున్నారు..**
**7,578 రెవెన్యూ సదస్సుల్లో 4.61 లక్షల దరఖాస్తులు స్వీకరణ..**
**ఐదు నక్షా గ్రామాల్లో శరవేగంగా భూ సర్వే..**
**రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 16 (అక్షరంన్యూస్)**

హైదరాబాద్ : రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యలపై రైతులు చేసుకున్న దరఖాస్తులను నిర్ధేశించిన గడువులోగా పరిష్కరించాలని రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈనెల 3వ తేదీ నుంచి హైదరాబాద్ జిల్లా మినహా రాష్ట్ర వ్యాప్తంగా
అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని ఇప్పటి వరకు 561 మండలాల్లో 7,578 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించినట్లు వెల్లడించారు. ఈ సదస్సుల్లో 4.61 లక్షల దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈసదస్సులు ఈ నెల 20వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి మానవతా దృక్పధంతో వీలైనంత త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. రెవెన్యూ సదస్సుల నిర్వహణపై అధికారులతో ఆదివారం నాడు సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ఆగస్టు 15వ తేదీనాటికి అన్ని భూ సమస్యలను పరిష్కరించాలని ఈ ఇందిరమ్మ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా క్షేత్రస్థాయిలో అధికార యంత్రాంగం పనిచేయాలన్నారు.

గత పదేళ్ల కాలంలో భూ సమస్యలకు సంబంధించి రైతులు ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నారు. ధరణి చట్టం వచ్చాక తమ ప్రమేయం లేకుండానే రైతులు భూ సమస్యల్లో చిక్కుకున్నారు. సమస్యలను పరిష్కరించాల్సిన రెవెన్యూ యంత్రాంగం ధరణి కారణంగా ఉత్సవ విగ్రహాల్లా మారిపోయారు. ప్రతిదానికి కోర్టు మెట్లు ఎక్కడమేతప్ప రైతుకు మరోదారి లేకుండా పోయింది. దాదాపు గత రెండు నెలలుగా భూభారతి చట్టంలో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల్లో దాదాపు 50 ప్రాంతాల్లో తాను స్వయంగా పాల్గొనడం జరిగిందని, ఆసదస్సుల్లో రైతులు తమ గోసను ఆవేదనతో చెప్పుకోవడం తనను ఎంతో బాధకు గురిచేసిందన్నారు.

భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న సంకల్పంతో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి నేతృత్వంలో భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చాం. ఈ చట్టాన్ని క్షేత్రస్థాయిలో పకడ్బందీగా రైతులకు మేలు చేసేలా అమలు చేయాల్సిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు.

శరవేగంగా భూ సర్వే..



రాష్ట్రంలో తరతరాలుగా సర్వే చేయని లేదా సర్వే రికార్డులు లేని ఐదు నక్షా గ్రామాల్లో పైలట్ ప్రాజెక్ట్ కింద చేపట్టిన భూసర్వే శరవేగంగా సాగుతోందని మంత్రి పొంగులేటి తెలిపారు.

రాష్ట్రంలో నక్షా గ్రామాలను గత ప్రభుత్వం గాలికి వదిలేస్తే గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వం లోని ఇందిరమ్మ ప్రభుత్వం దీనికి పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో సర్వే చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో 413 నక్షా గ్రామాలకు గాను ఐదు గ్రామాలలో ప్రయోగాత్మకంగా గత నెల మూడవ వారం నుంచి సర్వేను ప్రారంభించడం జరిగిందన్నారు.

రాష్ట్రంలో పైలెట్ గ్రామాలుగా మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలం సలార్ నగర్‌లో 422 ఎకరాలకు 337 ఎకరాల్లో సర్వే పూర్తయిందన్నారు. జగిత్యాల్ జిల్లా భీర్పూర్ మండలం కొమ్మనాపల్లి ( కొత్తది) గ్రామంలో 626 ఎకరాలకు 269 ఎకరాలు, ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ములుగుమడ లోని 845 ఎకరాలకు 445 ఎకరాలు
ములుగు జిల్లా వెంకటాపురం మండలం నూగురులో 502 ఎకరాలకు 232 ఎకరాలు సంగారెడ్డి జిల్లా వట్ పల్లి మండలం షాహిద్ నగర్ లో 593 ఎకరాలకు 308 ఎకరాలలో సర్వే పూర్తయిందని తెలిపారు మొత్తం ఐదు గ్రామాల్లో 2988 ఎకరాలకు గాను ఇప్పటివరకు 1591 ఎకరాల్లో సర్వే పూర్తిచేయడం జరిగిందన్నారు. మరో వారం పదిరోజుల్లో సర్వే ప్రక్రియను మొత్తం పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. చిన్న వివాదాలకు తావులేకుండా రైతుల సమక్షంలోనే క్షేత్రస్థాయిలో భౌతికంగా ఈ సర్వే జరుగుతోందని మంత్రి వివరించారు. ఈ నూతన విధానాల వల్ల భూమి సమాచారం, పారదర్శకత, వివాద పరిష్కారం, భూ యాజమాన్యంలో స్పష్టత వస్తుందని ఫలితంగా రైతులు, గ్రామీణ భూ యజమానులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు

## గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 15 /తల్లాడ (అక్షరంన్యూస్)**

తల్లాడ : గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన ఆదివారం తల్లాడ ఎన్టీఆర్ కాలనీ సమీపంలో హైదరాబాద్, దేవరపల్లి జాతీయ రహదారిపై జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. తల్లాడకు చెందిన చల్లా కృష్ణయ్య (63) ఎన్టీఆర్ కాలనీ సమీపంలోని తన పొలం వద్దకు టీవీఎస్ మోపెడ్ పై వెళ్లి ఇంటికి తిరిగి వస్తుండగా ఆయన ప్రయాణిస్తున్న మోపెడ్ ను వెనక నుండి గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కృష్ణయ్య తలకు బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న తల్లాడ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి పోస్టుమార్టంకై మృతదేహాన్ని ఖమ్మం గవర్నమెంట్ హాస్పటల్ కు తరలించారు. మృతుని కొడుకు చల్లా నాగులు ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటకృష్ణ తెలిపారు. కాగా మృతుడు చల్లా కృష్ణయ్య కొడుకు చల్లా నాగులు బిజెపి తల్లాడ మండల అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ ధ్యేయంగా మనమంతా కలిసి పని చేయాలి

**రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి**
**జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగపరిరక్షణ యాత్రలో పాల్గొన్న మంత్రి పొంగులేటి..**







**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 15 (అక్షరంన్యూస్)**

రాజ్యాంగ పరిరక్షణ ధ్యేయంగా మనమంతాకలిసి పని చేయాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.ఆదివారం తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామంలో నిర్వహించిన రాజ్యాంగ పరిరక్షణ యాత్ర లో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాల్గొని, మాట్లాడుతూలి అందరికీ ఒకేలా చట్టం ఉండేలా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తయారు చేసిన రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన మహనీయులను విస్మరిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి గుణపాఠం చెప్పడంతో పాటు ప్రజలకు రాజ్యాంగం ఔన్నత్యాన్ని చెప్పేందుకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో పండగ వాతావరణంలో నిర్వహిస్తున్నామని అన్నారు. స్వాతంత్ర్యం కోసం మన పూర్వీకులు చేసిన పోరాటాలు మర్చిపోవద్దని, స్వాతంత్ర్యం కంటే ముందు మన పరిస్థితి, రాజ్యాంగం లేకపోతే మన బ్రతుకు ఎలా ఉండేదో స్వేచ్ఛ ఉంటుందా వంటి పలు అంశాలను గుర్తుంచుకోవాలని, కేంద్రం ప్రస్తుతం రాజ్యాంగ స్ఫూర్తి మర్చిపోయి అధికారం మాత్రమే చేపట్టాలని ప్రాంతాలకు, మతాలకు చిచ్చుపెడుతూ అభివృద్ధిని విస్మరిస్తుందని, సామాన్య ప్రజలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాల రాస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## కట్ల రంగారావును సన్మానించిన వైరా ప్రముఖులు.

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 16/ వైరా (అక్షరంన్యూస్)**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కట్ల రంగారావు ని వారి గృహం నందు కలిసి శాలువాతో సత్కరించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో వైరా పట్టణ ప్రముఖులు ఆవు నూరి వెంకటేశ్వర్లు ఎల్ఐసి వెంకటేశ్వర్లు , నల్లజాల రాంబాబు, తదితరులు ఉన్నారు.



# అరకపట్టి...! పొలం దున్ని...!!

**కూసుమంచిలో ఏరువాకకు మంత్రి పొంగులేటి శ్రీకారం..**
**రైతు శ్రేయస్సుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్లడి..**

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 16 (అక్షరంన్యూస్)

కూసుమంచి : రైతుల శ్రేయస్సు కోసం పాటుపడే ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. పాలేరు నియోజవర్గం పర్యటనలో భాగంగా కూసుమంచి మండల కేంద్రంలో జరిగిన ఏరువాక కార్యక్రమాన్ని మంత్రి పొంగులేటి ప్రారంభించారు. అరక పట్టి పొలం దున్నారు. రైతు సోదరులకు, మహిళా కూలీలకు ఏరువాక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... ఈ ఏడాది మంచి వర్షాలు పడి పాడిపంటల ఎగుమతిలో తెలంగాణ దేశంలోనే అగ్ర స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు.





# డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాల నుండి
# యువత విముక్తి కావాలి ..పి వై ఎల్

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 15 (అక్షరంన్యూస్)
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదు వారి వైఫల్యాలను ప్రశ్నించకుండా యువతకు డ్రగ్స్ గంజాయి ఇతర మత్తు పదార్థాలకు యువతనుబానిసలు చేస్తున్నారని పివైఎల్ ఖమ్మం జిల్లా మాజీ కార్యదర్శి కే శ్రీనివాస్ అన్నారు దేశంలో కోట్లాదిమంది యువకులు, ఉపాధి లేక రోడ్లపై మిస్సయిలుగా తిరుగుతున్నారని యువతకు ఉపాధి అవకాశాల కోసం యువత ఉద్యమించాలని వారు అన్నారు పాలకులు మతవిద్వేషాలతో ప్రజల మధ్య వైరుధ్యాలు పెంచడం జరుగుతుందని ఆరు ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. ఈరోజు ఖమ్మం జిల్లా రఘునాధపాలెం మండలం పెద్దర్లపూడి గ్రామంలో ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) ఖమ్మం డివిజన్ జనరల్ కౌన్సిల్ సిహెచ్ ధరుణ్ మాలోత్ బాలు జే భరత్ అధ్యక్షతన జరిగిన కౌన్సిల్లో కే శ్రీనివాస పాల్గొని మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో ఖనిజ సంపదను కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పడానికి ప్రభుత్వాలు ప్రయత్నాలు చేస్తున్నాయని వారిని అడ్డుకోవడంలో యువత ముందుండాలని వారు పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు.పివైఎల్ ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ప్రేమ్ సింగ్ రాకేష్ మాట్లాడుతూ డిగ్రీ పట్టాలు పొందిన యువత ఉద్యోగాలు



లేక బెట్టింగ్లకు డ్రగ్సులకు బానిసలై తిరుగుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.. రాష్ట్రంలో లక్షలాది ప్రభుత్వ కొలువలు ఖాళీగా ఉన్నప్పటికీ వాటిని భర్తీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని వారు విమర్శించారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం డివిజన్ కార్యదర్శి టి ఝాన్సీ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని నిత్యవసరకులధరలు విపరీతంగా పెరుగుతున్నాయని మహిళలపై అత్యాచారలు రోజురోజుకు పెరంతున్నాయని వారిని అరికట్టనులో పాలకులు వైఫల్యం చెందారనివారన్నారు పాలకులు అనురసిస్తున్న విధానాలపై వియత ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ జనరల్ కౌన్సిల్లో పిఓడబ్ల్యూ ఖమ్మం జిల్లా కార్యదర్శి ఆవుల మంగతాయి పివైఎల్ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి జె భారత్ జిల్లా నాయకులు మాలోత్ బాలు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి కే లక్ష్మణ్ ధరణ్ కనకరాజు మాక్క రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల విశ్వాసం,డాక్టర్లు, వాలంటీర్స్ అంకిత భావంతో పది సంవత్సరాలు క్రమం తప్పకుండా బోడేపూడి వైద్య శిబిరం సేవలు ..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 15/ వైరా (అక్షరంన్యూస్)**
వైరా:- డాక్టర్లు, వాలంటీర్స్ అంకిత భావంతో చేసిన కృషి వైరా బోడేపూడి వైద్య శిబిరం సేవలు ప్రజల విశ్వాసం నమ్మకం తో విజయవంతంగా పది సంవత్సరాలు పూర్తి చేసుకున్నాయి అని ప్రముఖ వైద్యులు చీకటి భారవి, బోడేపూడి కళానిలయం సంస్థ కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. ప్రతి నెల మూడవ ఆదివారం వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్ లో జరిగే వైద్య శిబిరం లో ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజీ వైద్యులు డాక్టర్ చీకటి భారవి బోడేపూడి కళానిలయం సంస్థ కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ పది సంవత్సరాల నుంచి క్రమం తప్పకుండా వైద్య శిబిరం నిర్వహించి ప్రజల ఆదరణ పొందింది అన్నారు,కార్పొరేట్ వైద్యం పేద మధ్యతరగతి ప్రజలకు భారం గా మారిన నేపథ్యంలో బోడేపూడి కళానిలయం సంస్థ వైద్య శిబిరం వంద రూపాయలకు నెల కు సరిపడా మందులు అందించడం జరుగుతుంది అని అన్నారు ఉదయం 5 గంటల ప్రారంభం అయ్యే వైద్య శిబిరం లో డాక్టర్స్, వాలంటీర్స్ అంకిత భావం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జట్ల రంగారావు, పిల్లుల మర్రి సుబ్బారావు, చింత నిప్పు చలపతిరావు, మాజీ ఎంపిపి బొంతు సమత, మాది నేని రజినీ, పాసంగులపాటి చలపతిరావు అయిలూరి శ్రీనివాసరెడ్డి,తోట నాగేశ్వరరావు, అనుమోలు రామారావు, మల్లెంపాటి ప్రసాద్, యనమద్ది రామకృష్ణ మాడపాటి రాజేష్, కంభంపాటి సత్యనారాయణ ,జస్మిత , హరి వెంకటేశ్వరరావు,పునాటి సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

## శీను బాబు ఆధ్వర్యంలో ఐఎన్టీయూసీ నాయకుని జన్మదిన వేడుకలు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూన్ 15 అక్షరం న్యూస్**
ఐఎన్టియుసి ఆర్జి- 3 బ్రాంచ్ సెక్రటరీ సందెల కుమారస్వామి జన్మదిన వేడుకలను ఆదివారం రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని ఐఎన్టియుసి కార్యాలయం శ్రీపాద భవన్లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శీను బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేపి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఉన్నత పదవులు ఆశించి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని శీను బాబు కోరారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి నాయకులు, మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## జర్నలిస్టుల మహాసభలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయరమణారావు



**పెద్దపల్లి టౌన్ జూన్ 15 అక్షరం న్యూస్**
పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్.ఆర్. గార్డెన్స్‌లో ఆదివారం జరుగిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం టీడబ్ల్యూ జేయు ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ ఐజెయూ అనుబంధ పెద్దపల్లి జిల్లా శాఖ నిర్వహించిన మూడవ మహాసభ కార్యక్రమం ఎంతో ఉత్సాహంగా సాగింది ఈ కార్యక్రమానికి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ముఖ్య అతిథిగా హాజరై మీడియా పాత్రపై తన అభిప్రాయాలను పంచుకున్నారు మీడియా పాత్రికేయులందరికీ ఎమ్మెల్యే అభినందన తెలిపారు ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిస్టులు సమాజానికి దర్పణంలా నిలుస్తూ ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు ప్రభుత్వ పథకాల అమలు ప్రజల చైతన్యం కోసం జర్నలిస్టుల కృషి అభినందనీయం అని అన్నారు అలాగే జర్నలిస్టులకు హెల్త్ కార్డులు గృహస్థలాల కేటాయింపు ఇతర సంక్షేమ పథకాలు అమలు చేయాలన్న దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని తాను ఈ విషయంలో పూర్తి స్థాయిలో మద్దతుగా ఉంటానని హామీ ఇచ్చారు అనంతరం ఘన సత్కారం చేశారు సంఘం తరఫున అభినందనలు తెలిపారు జర్నలిస్టుల సంఘం నేతలు ముందుగా ఎమ్మెల్యే విజయరమణారావును శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరు ఉత్సాహభరితంగా పాల్గొనగా వేదిక వాతావరణం స్నేహభావంతో నిండి ఉంటుందాన్నారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మాడల స్థాయి జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా పలు అంశాలపై జర్నలిస్టులు తమ అభిప్రాయాలను వెల్లడించారు వారు ఎదుర్కొంటున్న సమస్యలు తమ హక్కులు ప్రభుత్వ పరంగా రావలసిన మద్దతు తదితర అంశాలను వివరంగా చర్చించారు

## రైతు నేస్తం కార్యక్రమానికి తరలిరండి
### పెద్దపల్లి మండలంలోని బ్రాహ్మణపల్లి, రాఘవపూర్, కొత్తపల్లి రైతు వేదికలలో రైతు నేస్తం కార్యక్రమం
### వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడనున్న ముఖ్యమంత్రి
### రైతులందరూ రైతు వేదికల వద్దకు రావాలని కోరిన ఏవో అలివేణి



పెద్దపల్లి ప్రతినిధి జూన్ 15 అక్షరం లేదు పెద్దపల్లి మండలంలోని బ్రాహ్మణపల్లి రాఘవపూర్ కొత్తపల్లి రైతు వేదికలలో తెలంగాణ ప్రభుత్వం వీడియో కాన్ఫరెన్స్ అనుసంధాన ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించనుందని ఏవో అలివేణి తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యద మంత్రివర్యులు మరియూ వ్యవసాయ శాఖ మంత్రివర్యులు గారిచే రాష్ట్రంలోని 1031 రైతువేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధాన ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించ నున్నారు. అదేవిధంగా రైతు భరోసా పథకం మరియు వివిధ పథకాల గురించి రైతులనుద్దేశించి ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తమ సందేశాన్ని మాట్లాడుతారు. కావునా పెద్దపల్లి మండల రైతులందరూ తమకు అందుబాటులో ఉన్న బ్రాహ్మణపల్లి, రాఘవపూర్, కొత్తపల్లి రైతు వేదికలకు రైతులు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయగలరని మండల వ్యవసాయ అధికారి అలివేణి కోరారు.

## తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో
### ఘనంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 15 /తల్లాడ (అక్షరంన్యూస్)**
తల్లాడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఘనంగా తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి మల్లు భట్టి విక్రమార్క కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అనంతరం కాపా సుధాకర్ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గురించి మాట్లాడుతూ నిత్యం ప్రజా సంక్షేమమే ఊపిరిగా జీవిస్తూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో తనదైన పాత్రను పోషిస్తూ పాలనలో నూతన ఒరవడులతో ముందుకు సాగుతున్న బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అని సమాజ శ్రేయస్సు కోసం నూతన ఆలోచనలతో ప్రజాసంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తూ ప్రజలకు ప్రేరణగా నిలుస్తున్న మహోన్నమైన వ్యక్తి మల్లు భట్టి విక్రమార్క అని తెలిపారు. భవిష్యత్తులో మల్లు భట్టి విక్రమార్క కాంగ్రెస్ పార్టీ లో మరెన్నో పదవులు పొందుతూ ముందుకు కొనసాగాలని నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కాంగ్రెస్ పార్టీకి మరియు తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దగ్గుల రఘుపతి రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కేతేపల్లి భాస్కరరావు,రమేష్, చారి, జిల్లా యువజన నాయకులు కటిక కిరణ్ కుమార్, అడపా అనిల్ చౌదరి,ఎర్రి కృష్ణారావు, భూక్యా అంజయ్య, యూత్ మండల నాయకులు గుజ్జులా పూడి చింటూ,కాంగ్రెస్ పార్టీ మండల సోషల్ మీడియా ఇన్చార్జ్ ఎస్.కె జమాల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులుతదితరులు పాల్గొన్నారు.



## చైతన్యపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రోహిణి ఫౌండేషన్ వైద్య శిబిరం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఎఫ్ సి ఐ టౌన్షిప్ పక్కన గల చైతన్యపురి కాలనీలో ఆదివారం ఎన్టిపిసి సి ఎస్ ఆర్ రోహిణి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో రాపిడ్ హీమోగ్లోబిన్ పరీక్ష, షుగర్ పరీక్ష, క్విక్ వైటల్ సైన్స్ (రక్తపోటు, పల్స్ మొదలైనవి), ఎత్తు, బరువు, బీఎంఐ () చెకప్‌లు చేశారు. ఈ శిబిరంలో ప్రధాన ఆకర్షణగా దంత వైద్య పరిశీలనతో పాటు నోటి క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహించబడింది. అలాగే రక్తం తక్కువగా ఉన్న వారికి ఐరన్ ట్యాబ్లెట్లు, దంత సమస్యలు ఉన్న వారికి ప్రత్యేక టూత్ బ్రష్ మరియు టూత్ పేస్ట్ ఉచితంగా అందించారు. ఈ శిబిరానికి కాలనీ మరియు పరిసర ప్రాంతాలకి చెందిన సుమారుగా 250%-%280 మందికి పైగా వ్యక్తులను స్క్రీనింగ్ చేయడం జరిగింది. అవసరమైన రోగులకు తగిన చికిత్సా ప్రణాళికను వివరించి, ఎన్ టి పి సి ఎస్ ఆర్ సి డి2024 స్పాన్సర్‌షిప్ ద్వారా ఉచితంగా నిర్వహిస్తున్నారు. ఈ శిబిరాన్ని ప్రముఖ పిల్లల దంతవైద్య నిపుణులు డా. సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. శిబిరానికి నాయకత్వం వహించిన వైద్యులు: డా. నిధిన్ (టీం లీడ్), డా. వంశీ (టీం లీడ్), డా. అరుణ్, డా. దనంజయ్. మొత్తం 6 మందితో కూడిన వైద్య బృందం ఈ శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైతన్యపురి కాలనీ పెద్దలకు, వృద్ధులకు, మహిళలకు మరియు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్టిపిసి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంత్రికి ఘనంగా స్వాగతం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు కార్పొరేషన్ పరిధిలోని ఎన్టిపిసి లోని పలు డివిజన్లోని అధ్యక్షులు ఎన్టిపిసి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఆసిఫ్ పాషా ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ కు ఆదివారం ఘనంగా స్వాగతం పలికారు. ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రాష్ట్ర మంత్రిగా మొట్టమొదటిసారిగా గోదావరిఖని కి వచ్చిన సందర్భంగా ఎన్టిపిసి లోని పలు డివిజన్ లో నుండి మహిళలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కార్పొరేషన్ కార్యాలయం అంబేద్కర్ విగ్రహం ముందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి లక్ష్మణ్ కుమార్ ను ఎన్ టి పి సి కి చెందిన డివిజన్ల అధ్యక్షులు శాలువాతో పూలమాల వేసి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో రెండవ డివిజన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ముచ్చకుర్తి రమేష్ ,మూడోవ డివిజన్ అధ్యక్షులు లంబు కిషన్ రెడ్డి, ఈదునూరి మల్లేష్, నాల్గవ డివిజన్ అధ్యక్షులు బొడిగె భరత్ గౌడ్,అధ్యక్షులు ఈదునూరి రవి, మెరుగు అభిషేక్ తో పాటు,పలు డివిజన్ లోని మహిళా అధ్యక్షురాలు. కార్యకర్తలు, మరియు రెండవ డివిజన్ యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## లబ్దిదారులకు ఉచితంగా ఇసుక పంపిణీ - తహశీల్దార్ బి బాలకిషన్

**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ జూన్ 14(అక్షరం న్యూస్)**



గంగారం మండలం లోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం లో లబ్ధి పొందిన లబ్దిదారులకు ఉచితంగా ఇసుక పంపిణీ కార్యక్రమాన్ని చేపడతామని శనివారం మండల తహశీల్దార్ బి బాలకిషన్ తెలిపారు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు ఇసుక పొందేందుకు లబ్ది దారులు దరఖాస్తు పెట్టుకుంటే వారికి స్లిప్పు (కూపన్లు) అందజేసి ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు

# పుష్పాలంకరణ వేడుకలో పాల్గొన్న.. డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 15 (అక్షరంన్యూస్)**

కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన కానుగుల వెంకటేశ్వర్లు -శ్రీలత ల కుమార్తెలు లాస్య శ్రీ, నిత్యశ్రీ ల పుష్పాలంకరణ వేడుక స్థానిక ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ పాల్గొని చిరం జీవులను అక్షింతలు వేసి చల్లగా ఉండాలని ఆశీర్వదించారు. ప్రతి ఇంటికి ఆడపిల్లే లక్ష్మీదేవి అని, పుష్పాలంకరణ సమయానికి వచ్చిందంటే తల్లిదండ్రులు ఎంతో సంతోషిస్తారని ప్రతి కన్నతండ్రి కి బాధ్యతలు గుర్తుకు వస్తాయని, అన్నారు. చేరుకున్న బంధుమిత్రులతో ఇష్టా గోష్టి లో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ రైతుల ఖాతాలో రైతు భరోసా నిధులు జమ అవుతాయని, ఈనెల చివరికల్లా స్థానిక సంస్థల ఎన్నికలు నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందని, పూర్తిస్థాయిలో గ్రామ స్వరాజ్యం రావాలంటే, పథకాలు సక్రమంగా అమలు జరగాలంటే ఇతర పార్టీల వాళ్లు చెప్పే మాటలు, ప్రలోభాలకు లొంగిపోవద్దని ఎన్ని కష్ట నష్టాలు ఎదురైనా, ఇచ్చిన మాటకు కట్టుబడి రాజకీయాలు కులాలు వర్గాలు కతీతంగా పథకాన్ని అమలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి



ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బానోతు నరసింహ నాయక్, శీలం పుల్లయ్య,కొమ్మినేని వెంకన్న, పోతనబోయిన ఉపేందర్ పోతన బోయిన వెంకన్న కానుగుల కృష్ణ కానుగుల చిరంజీవి బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి చేతుల మీదుగా..

**రైతు భరోసా నిధులు నేడే విడుదల**

**మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్**

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) జూన్ 15 అక్షరం న్యూస్ :**

డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ నుండి వచ్చిన ఆదేశాల ప్రకారం నేడు సోమవారం రోజున సాయంత్రం 3.30 నిమిషాలకి రాష్ట్ర ముఖ్యమంత్రి, రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా రైతు భరోసా నిధులు విడుదల చేయడం జరుగుతుందని రామగిరి మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ, విడతల వారిగ రైతు భరోసా విడుదల కార్యక్రమం అగ్రికల్చర్ యూనివర్సిటీ ఆడిటోరియం నుండి ప్రత్యక్ష ప్రసారం జరగనుందనీ ఈ రైతు భరోసా కార్యక్రమాన్ని రామగిరి మండలానికి చెందిన అందరూ రైతులు తమ యొక్క రైతు వేదికలు రత్నాపూర్, ఆదివారం పేట, సుందిళ్ల రైతు వేదికల నుండి వీక్షించాలనీ తెలిపారు .కాబట్టి అందరూ రైతులు మీ దగ్గరలో ఉన్న రైతు వేదికలలో అధిక సంఖ్యలో హాజరు కాగలరని మా విజ్ఞప్తి చేశారు. అలాగే ఈ మధ్యకాలంలో జూన్ 5,2025 వరకు వచ్చిన కొత్త పాస్ బుక్కులకు సంబంధించి ఆధార్, బ్యాంకు ఖాతా వివరాలను మీ వ్యవసాయ విస్తరణ అధికారికి జూన్ 20వ తారీకు లోపు అందజేయలనీ తెలిపారు.

# వారాల రామారావుకి ఘన నివాళి అర్పించిన తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 15 /తల్లాడ (అక్షరంన్యూస్)**

తల్లాడ మండలం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వారాల అజయ్ తండ్రి వారాల రామారావు అనారోగ్యం కారణంగా మృతి చెందారు .ఈ విషయం తెలుసుకున్న తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తల్లాడ మండలంలోని బిల్లుపాడు గ్రామం డిబి కాలనీలో వారాల రామారావు భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి వారాల అజయ్ ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండల్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.

# భట్టి జన్మదిన సంద్భంగా ప్రత్యేక పూజలు..





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 15 /వైరా (అక్షరంన్యూస్)

బోనకల్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. గ్రామంలోని ప్రసిద్ధ పురాతన శ్రీ శంభు లింగేశ్వర స్వామి మరియు శ్రీ అభయా ంజనేయ ఆలయంలో భట్టి మరియు వారి కుటుంబ సభ్యుల పేరిట అర్చన, అభిషేక క్యాక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా, భట్టి కి ఆయురా రోగ్యాలు, శక్తి సామర్థ్యాలు ప్రసాదించాలని, ప్రజా సంక్షేమం మరియు రాష్ట్ర ప్రగతి కోసం వారి ఆలోచనలు, ఆశయాలు నెరవేరేలా భగవంతుడు మనోధైర్యం, అధికారం ఇవ్వాలని కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర యువ నాయకులు బీపీ నాయక్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు చేబ్రోలు రమ, మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, గ్రామ శాఖ అధ్యక్షులు తోటపల్లి స్వామి, సీనియర్ నాయకులు పాసంగులపాటి కోటేశ్వరరావు, మరీదు శ్రీనివాసరావు, చేబ్రోలు వెంకటేశ్వర్లు, అంతోటి వెంకటేశ్వర్లు, మాజీ మండల పరిషత్ సభ్యులు రమేష్, శివాలయ ఆలయ కమిటీ చైర్మన్ యార్లగడ్డ శ్రీనివాసరావు, రామాచారి, యార్లగడ్డ కృష్ణయ్య, ఆళ్ల నాగరాజు, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు భానోత్ జ్వాల, ప్రధాన కార్యదర్శి వేణు గోపాల్, సంయుక్త కార్యదర్శి మల్లెల ఉపేందర్, కోశాధికారి గాలి రాముడు, మండల యూత్ కార్యదర్శి గుగులోత్ చందు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంచినీటి రిజర్వాయర్లు శుభ్రపరిచిన మున్సిపల్ సిబ్బంది





**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు చేయడంలో భాగంగా రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం మంచి నీటి ఉపరితల జలాశయాలను శుభ్రపరిచే కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఆదేశాల మేరకు ఆదివారం భీముని పట్నం లోని ఉపరితల జలాశయంతో పాటు, జలాశయం ఆవరణ లోని పరిసరాలను శుభ్రపరిచి కార్యక్రమాన్ని ప్రారంభించారు.. ప్రణాళికలో భాగంగా నగరంలోని మిగిలిన ఉపరితల జలాశయాలను కూడా శుభ్రపరుస్తామని నగర పాలక సంస్థ డి ఇ ఇ జమీల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ వార్డు అధికారులు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# ముగిసిన వేసవి కరాటి శిక్షణ తరగతులు ..



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 15/ వైరా (అక్షరంన్యూస్)**

వైరా స్థానిక బాలికలు ఉన్నంత పాఠశాల యందు ముగిసిన వేసవి కరాటే శిక్షణ తరగతులు.. అనంతరం పిల్లలు 45 రోజులు నేర్చుకున్న కరాటి ఈరోజు ప్రదర్శన నిర్వహించడం జరిగింది వారికి వైరా ముఖ్య అతిథులతో సర్టిఫికెట్లు అందించారు. ఈ కార్యక్రమం ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మాజీ ముళ్ళపాటి సీతారాములు, వైరా ఎస్సై పి. రామారావు పాల్గొని వారు కరాటే నేర్చుకున్న విద్యార్థులతో కరాటే వలన ఎంతో ఉపయోగముందని ఆరోగ్యానికి మంచిగా ఉపయోగపడుతుందని కొని ఆడారు అనంతరం రఘు మాస్టర్ను అభినందించారు రఘు కరాటే శిక్షణ గత 14 సంవత్సరాల నుండి నిర్ణయిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సైదులు సురేష సారీ దినేష్ కిరణు పిల్లల తల్లిదండ్రులు పిల్లలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మరణించిన స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) జూన్ 15 :**



ఇటీవల సిద్దిపేట హైవే పై జరిగిన రోడ్డు ప్రమాదంలో మండలంలోని గబ్బెట్ట గ్రామానికి చెందిన కొడిశాల కుమారస్వామి మృతి చెందగా, అతని మరణ వార్త తెలుసుకున్న జనగామ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చదువు కున్న అతని చిన్ననాటి స్నేహితులు అంతా కలిసి ఆదివారం గ్రామానికి చేరుకొని మరణించిన స్నేహితుని కుటుంబానికి 90 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్నేహమంటే సంతోషంలోనే కాదు, ఆపద సమయంలో కూడా ఆదుకునేదే నిజమైన స్నేహమని వారన్నారు. ఈ కార్యక్రమంలో చిన్ననాటి స్నేహితులు గద్దల కిషోర్, కంతి రాజయ్య, కలకోట ఏకాంతం,దామెర.పరమేశ్వర్, కొమ్ముల.రంజిత్,కిషన్ రావు, మాదారపు ప్రేమ్,గుండె విజయ్, పుట్టల సత్యం

# క్యారెక్టర్ సర్టిఫికెట్ పేరుతో కాంట్రాక్టు కార్మికులను మళ్లీ ఇబ్బందులకు గురిచేస్తున్న ఎన్ టి పి సి

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

కాంట్రాక్ట్ కార్మికుల భాగస్వామ్యం కష్టంతో పెద్ద ఎత్తున రామగుండం ఎన్టిపిసి లో విద్యుత్ ఉత్పత్తి సజావుగా జరుగుతూ అనేక రికార్డు సృష్టిస్తున్న దశలో యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికులపై మరోసారి ఉక్కు పాదం మోపడానికి ప్రయత్నిస్తుందని ఎన్టిపిసి కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు విమర్శించారు. ఎన్టిపిసి యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికులను క్యారెక్టర్ సర్టిఫికెట్ పేరుతో మానసిక ఇబ్బందులకు గురిచేసే విధానాన్ని మానుకోవాలని కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా ఎన్టిపిసి జేఏసీ కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ ఎన్టిపిసి యాజమాన్యం గతంలో ఇచ్చినట్టుగా ఆరు నెలల గేటు పాస్ ఇవ్వకుండా 14 రోజుల గేటు పాసులు జారీ చేస్తూ, స్థానిక ప్రజా ప్రతినిధుల వద్ద నుండి క్యారెక్టర్ )సర్టిఫికెట్ తీసుకురావాలని, లేకుంటే 14 రోజుల గేటు పాస్ జారీ చేస్తామని కార్మికులను మనోధైర్యం కోల్పోయే విధంగా, ఇబ్బందులకు గురి చేసే విధానం మానుకోని, గత అగ్రిమెంట్ ప్రకారం ఎలాంటి షరతులు లేకుండా కార్మికులకు ఆరు నెలల గేటు పాసు జారీ చేయాలని యాజమాన్యాన్ని జేఏసీ కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.కార్మికులు ఎవరు కూడా యాజమాన్య బెదిరింపులకు భయపడి, క్యారెక్టర్() సర్టిఫికెట్ తీసుకురావాల్సిన అవసరం లేదని తెలియజేశారు.ఎన్ టి పి సి యాజమాన్యం గతంలో చేసుకున్న అగ్రిమెంట్ ను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా, కొత్త కొత్త విషయాలు తెరపైకి తెస్తూ, కార్మికులు మనోధైర్యం కోల్పోయే విధంగా, మానసిక ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు.ఇప్పటికైనా ఎన్టిపిసి యాజమాన్యం గత అగ్రిమెంట్ ప్రకారం సీనియర్ కార్మికులకు మరియు ఐటిఐ కార్మికులకు ప్రమోషన్ పాలసీని అమలు చేయాలని, డిపెండెంట్ కార్మికులకు పూర్తి అలవెన్సులు చెల్లించాలని, 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న కార్మికులను 65 సంవత్సరాల వరకు విధుల్లో కొనసాగించాలని, మెడికల్ టెస్టుల పేరుతో కార్మికులను ఇబ్బందులకు గురిచేయకుండా, ఎన్ టి పి సి హాస్పిటల్ లోనే కార్డియాలజిస్ట్ డాక్టర్ ను నియమించి, స్థానికంగానే పరీక్షలను పూర్తి చేయాలని కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. జేఏసీ నాయకులు నాంసాని శంకర్,చిలుక శంకర్,భూమల్ల చందర్, ఇజ్జగిరి భూమయ్య, ఆర్ రాజమల్లయ్య, ఆర్ లక్ష్మణ్, డి సత్యం, చింతల సత్యం,ఏ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 15 /తల్లాడ (అక్షరంన్యూస్)**

తల్లాడ మండలం పార్టీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను మండల అధ్యక్షులు కాపా సుధాకర్ ఆధ్వర్యంలో జిల్లా యువ నాయకుడు అడపా అనిల్ చౌదరి ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి భట్టి విక్రమార్క జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నిత్యం ప్రజా సంక్షేమమే ఊపిరిగా జీవిస్తూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో తనదైన పాత్రను పోషిస్తూ పాలనలో నూతన వరవడలుతో ముందుకు సాగుతున్న బలహీన వర్గాలు ఆశాజ్యోతి అని సమాజ శ్రేయస్ కోసం నిరంతరం కృషి చేస్తూ ప్రజలకు ప్రేరణగా నిలుస్తున్న మహోన్నమైన వ్యక్తి మల్లు భట్టి విక్రమార్క . అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కటిక కిరణ్ కుమార్. వీరబాబు ముదిరాజ్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# వారాల రామారావు పార్థివదేహాన్ని సందర్శించి, నివాళులు అర్పించిన.

**– జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అడపా అనిల్ చౌదరి**



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 15/ తల్లాడ (అక్షరంన్యూస్)**



తల్లాడ మండలం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వారాల అజయ్ తండ్రి వారాల రామారావు అనారోగ్యం కారణంగా మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన నాయకులు అడపా అనిల్ చౌదరి ఆదివారం బిల్లుపాడు గ్రామం డిబి కాలనీలో వారాల రామారావు భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి, వారాల అజయ్ ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీరబాబు ముదిరాజ్, నాయుడు శ్రీకాంత్పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## కృషి పట్టుదల నిబద్ధత గల గొప్ప రాజకీయ నాయకుడు మానవతావాది.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

### వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 15 /వైరా (అక్షరంన్యూస్)**

తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్స్ పంచి పెట్టి వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పెద్దలు భట్టి విక్రమార్క మల్లు కృషి పట్టుదల నిబద్ధత గల గొప్ప రాజకీయ నాయకుడు మానవతావాది బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు సుస్థిర పాలనను అందించడానికి కృషి చేసే ప్రముఖ రాజకీయ నాయకుల ఒకరిగా పేరు గాంచిన మన భట్టి విక్రమార్క మల్లు కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు సిద్ధించాలని ఆ భగవంతుని కోరుకుంటున్నాను... కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజయవంతంగా రెండో రోజు సిపిఎం రాజకీయ శిక్షణ తరగతులు ..




**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 15 /తల్లాడ (అక్షరంన్యూస్)**

తల్లాడ మండలం కుర్నవల్లిలో డివిజన్ స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు ఉదయం పార్టీ నిర్మాణం క్లాసుని రాష్ట్ర నాయకులు పొన్నం వెంకటేశ్వరావు సాయంత్రం రాజకీయ అర్థశాస్త్రం క్లాస్ నీ కొండలరావు బోధించారు. ఈ శిక్షణా తరగతులకు ప్రిన్సిపల్ గా పార్టీ డివిజన్ కార్యదర్శి సేలం సత్యనారాయణ రెడ్డి వ్యవహరించారు. ఈ శిక్షణ తరగతులకు పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాచర్ల భారతి మాదినేని రమేష్ నాయకులు తాతా భాస్కరరావు మోరంపూడి పాండురంగారావు చలమాల విటల్ రావు జాజిరి శ్రీనివాసరావు తన్నీరు కృష్ణ అర్జున్ రావు అయినాల రామలింగేశ్వరరావు కొలకపోగు సర్వేశ్వరరావు మాదాల వెంకటేశ్వరరావు గాయం తిరుపతి రావు అర్వపల్లి జగన్ మోహన్ రావు జాజిరి జ్యోతి రావుల రాజబాబు పులి కృష్ణయ్య కళ్యాణపు కృష్ణయ్య సేలం పక్కీరమ్మ ఐలూరి రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి మండల కేంద్రంలోని కొత్త తహశీల్దార్ కార్యాలయం కోసం భూమి పూజ

### చేసిన ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 15 జిల్లా పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రజల కోసం మౌలిక సదుపాయాల అభివృద్ధిలో మరో కీలక ఘట్టం ప్రారంభమైంది. దాదాపు రూ.1 కోటి వ్యయంతో నిర్మించబోయే తహశీల్దార్ కార్యాలయం కోసం ఆదివారం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ భూమి పూజ చేశారు. వారితో పాటు వారి సతీమణి మనాలి ఠాకూర్ పాల్గొన్నారు.ఈ కార్యాలయం 7 విభాగాల గదులు, ఆధునిక సదుపాయాలు, ప్రజలకు సౌకర్యవంతమైన సేవలందించేందుకు అవసరమైన మౌలిక సౌకర్యాలతో నిర్మించనున్నారు. దీని నిర్మాణం పూర్తయ్యే తరువాత మండల స్థాయిలో ప్రజలకు తమ భూమి, రెవెన్యూ, పాస్బుక్, రెగ్యులర్ నమోదు, రిజిస్ట్రేషన్ వంటి ప్రభుత్వ సేవలు మరింత వేగవంతంగా, పారదర్శకంగా లభించే అవకాశం కలుగుతుంది.ఈ సందర్భాన్ని పురస్కరించుకుని గౌరవ ఎమ్మెల్యే మాట్లాడుతూ:n "పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధే నా ధ్యేయం. ప్రతి మండల కేంద్రాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడమే నా కృషి. ఈ తహశీల్దార్ కార్యాలయం ద్వారా ప్రజలకు తక్షణ సేవలు అందుబాటులోకి వస్తాయి. ఇది ప్రజాసేవకు, పారదర్శక పాలనకు మార్గదర్శకమవుతుంది" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, స్థానిక అధికారులు, గ్రామ సర్పంచ్‌లు, రెవెన్యూ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతు సంఘాల ప్రతినిధులు, స్థానిక పెద్దలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజలు హర్షాతిరేకాలతో ఎమ్మెల్యే కి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన రెవెన్యూ శాఖ అధికారులకు ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజల కోసం కార్యాలయాన్ని అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, స్థానిక అధికారులు, గ్రామ సర్పంచ్‌లు, రెవెన్యూ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతు సంఘాల ప్రతినిధులు, స్థానిక పెద్దలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజలు హర్షాతిరేకాలతో ఎమ్మెల్యే కి అభినందనలు తెలియజేశారు.

# ఖండించిన ట్రంప్..



వెనెజులా నుంచి అమెరికాకు వలసొచ్చిన వారి బహిష్కరణకు సంబంధించిన కేసులో అక్కడి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఖండించారు. దేశంలో అక్రమంగా ఉంటున్న వెనెజులా గ్యాంగ్‌ను బహిష్కరించడం కోసం ట్రంప్ చేస్తున్న ప్రయత్నాలకు సుప్రీంకోర్టు అడ్డుతగలడంపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఈ మేరకు ఆయన తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్ వేదికగా ఒక పోస్టు పెట్టారు.
మన దేశంలోకి అక్రమంగా వచ్చిన వాళ్లను బలవంతంగా పంపడాన్ని అనుమతించబోమని సుప్రీంకోర్టు ఇప్పుడే తీర్పు చెప్పింది. వలసొచ్చిన వాళ్లలో అనేకమంది హంతకులు, మాదకద్రవ్యాల వ్యాపారులు, నేరస్థులు ఉన్నారు. సుప్రీం తీర్పు నేపథ్యంలో వారిని చట్టబద్ధంగా దేశం నుంచి పంపించేందుకు చాలా సంవత్సరాలు పడుతుంది. ఈలోగా వాళ్లు దేశంలో అనేక నేరాలకు పాల్పడుతారు. ఇది అమెరికన్లకు హాని చేస్తుంది. కోర్టు తీర్పు మరింత మంది నేరస్థులు మన దేశంలోకి అక్రమంగా ప్రవేశించడాన్ని ప్రోత్సహిస్తుంది. వారు ఇక్కడికి వచ్చి విధ్వంసం సృష్టిస్తారు. గత అధ్యక్షుడు జో బైడెన్ లక్షలాది మంది క్రిమినల్స్ అక్రమంగా మన దేశంలోకి రావడానికి అనుమతించారు. వాళ్లను బయటకు పంపించేందుకు మాత్రం మనం సుదీర్ఘమైన చట్టబద్ధమైన ప్రక్రియను అనుసరించాలి. మన దేశాన్ని రక్షించడానికి ప్రయత్నించిన జస్టిస్ అలిటో, జస్టిస్ థామస్‌లకు కృతజ్ఞతలు. ఇది అమెరికాకు ప్రమాదకరమైన రోజు' అని ట్రంప్ పేర్కొన్నారు.కాగా 1798 నాటి ఏలియన్ ఎనిమీస్ యాక్ట్‌ను వినియోగించి అమెరికాలో ఉంటున్న వెనెజులాకు చెందిన గ్యాంగ్‌ను బహిష్కరించాలని ట్రంప్ ప్రయత్నించారు. ఈ చర్యలకు అక్కడి సుప్రీంకోర్టు అడ్డుకట్ట వేసింది. వారి బహిష్కరణను చట్టబద్ధంగా సవాల్ చేయడానికి వారికి తగినంత సమయం ఇవ్వాలని సుప్రీం తీర్పునిచ్చింది. దీనిపైనే ట్రంప్ తాజాగా స్పందించారు.
ట్రంప్ సర్కార్ వినూత్న ఆలోచన.. వలసదారులకు పౌరసత్వం కోసం బిగ్‌బాస్ తరహా రియాలిటీ షో
రెండోసారి అగ్రరాజ్యం అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ .. యూఎస్‌లో అక్రమంగా నివసిస్తున్న వలసదారుల పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నారు. దేశ వ్యాప్తంగా వేలాది మంది వలసదారులను గుర్తించి తమ దేశాలకు పంపించేశారు. ఈ క్రమంలో వలసదారులకు ఓ అవకాశం కల్పించనున్నట్లు తెలిసింది. అమెరికా పౌరసత్వం ) పొందడానికి వలసదారుల కోసం 'బిగ్ బాస్' తరహాలో ఓ రియాలిటీ షోను ఏర్పాటు చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ అంశం పరిశీలనలో ఉందని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ తాజాగా వెల్లడించింది. పరిశీలనలో ఉన్న ఈ ప్రతిపాదన ఇంకా ఆమోదం కానీ, తిరస్కరణ కానీ పొందలేదని తెలిపారు. ఈ ప్రతిపాదిత రియాలిటీ షో ఎల్లిస్ ఐలాండ్‌లో నిర్వహించే అవకాశం ఉన్నట్లు అమెరికా మీడియా తెలిపింది. ఈ షోలో పాల్గొనే వలసదారులు అమెరికాపై తమ దేశభక్తిని, నిబద్ధతను చాటుకునేందుకు వివిధ పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుంది. ఈ పోటీల్లో గోల్డ్ రష్, కార్ అసెంబ్లీ వంటి టాస్కులు, అమెరికా చరిత్ర, సంస్కృతిపై పరీక్షలు ఉండొచ్చని సమాచారం. ఈ షోలో ఎపిసోడ్‌కు ఒకరిని చొప్పున ఎలిమినేట్ చేసే అవకాశం ఉంది. చివరి విజేతకు అమెరికా పౌరసత్వం లభించే అవకాశం ఉంటుంది.

# కాంగ్రెస్ పంపిన జాబితాలో పేరు లేకున్నా.. శశిథరూర్‌ను ఎంపిక చేసిన కేంద్రం





పాకిస్థాన్ ఉగ్ర కుట్రలను ప్రపంచదేశాలకు వివరించడం కోసం ఏడు అఖిలపక్ష బృందాలను కేంద్రం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఆ ప్రతినిధుల బృందాలకు నాయకత్వం వహించే ఏడుగురు వివిధ రాజకీయ పార్టీల ఎంపీల పేర్లను శనివారం ప్రకటించింది. వీరిలో కాంగ్రెస్ నుంచి సీనియర్ నాయకుడు శశిథరూర్ ఉన్నారు. కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు కోరిక మేరకు ఆయా పార్టీలు తమ నేతల పేర్లను ప్రభుత్వానికి పంపారు.అయితే, కాంగ్రెస్ పంపిన లిస్ట్‌లో శశిథరూర్ పేరు లేకపోయినా అనూహ్యంగా ఆయనను కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసింది. ఈ విషయాన్ని కాంగ్రెస్ నేత జైరామ్ రమేశ్ ఎక్స్ వేదికగా తెలిపారు. నిన్న ఉదయం (మే 16) పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజుజు.. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్‌తో మాట్లాడినట్లు చెప్పారు. పాక్ ఉగ్రవాదంపై భారత్ వైఖరిని ప్రపంచదేశాలకు వివరించేందుకు విదేశాలకు పంపే ప్రతినిధుల బృందాలకు నలుగురు ఎంపీల పేర్లను ప్రతిపాదించాలని కోరినట్లు చెప్పారు. ఆయన విజ్ఞప్తి మేరకు నిన్న మధ్యాహ్నం కాంగ్రెస్ పార్టీ ఆనంద్ శర్మ, గౌరవ్ గొగోయ్, డాక్టర్ సయ్యద్ నసీర్ హుస్సేన్, రాజ బ్రార్ పేర్లను పంపినట్లు చెప్పారు. కాంగ్రెస్ పంపిన ప్రతిపాదనలో థరూర్ పేరు లేదని వెల్లడించారు. అయితే, కేంద్రం అనూహ్యంగా ఆయన్ని ఎంపిక చేసిందంటూ ఎక్స్‌లో రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ ట్వీట్ వైరల్ అవుతోంది.ఏడుగురు ప్రతినిధుల బృందం ఇదే.. ఆపరేషన్ సిందూర్ తర్వాత దాయాది దేశం పాకిస్థాన్‌తో భారత్ దౌత్య యుద్ధానికి సిద్ధమైంది. ఇందులో భాగంగా ఉగ్రవాదానికి, ఉగ్రవాదుల తయారీకి ఫ్యాక్టరీగా మారిన పాకిస్థాన్‌పై తీసుకుంటున్న దౌత్య చర్యల్లో భాగంగా విదేశాలకు భారత ప్రతినిధి బృందాలను పంపేందుకు కేంద్రం చర్యలు చేపట్టింది. పాక్ ఉగ్ర కుట్రలను ప్రపంచదేశాలకు వివరించడం కోసం ఏడు అఖిలపక్ష బృందాలను ఏర్పాటు చేసింది. ఆ ప్రతినిధుల బృందాలకు నాయకత్వం వహించే ఏడుగురు ఎంపీల పేర్లను శనివారం ప్రకటించింది.ఎంపీలు శశిథరూర్ (కాంగ్రెస్), రవిశంకర్ ప్రసాద్ (బీజేపీ), బైజయంత్ పాండా (బీజేపీ) సంజయ్ కుమార్ ఝా(జేడీయూ), కనిమొళి (డీఎంకే), సుప్రియా సూలే (ఎన్సీపీ –ఎస్పీ), శ్రీకాంత్ శిందే (శివసేన) విదేశాల్లో భారత బృందాలకు నాయకత్వం వహించనున్నట్లు కేంద్రం వెల్లడించింది. వీరి నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పాటుచేసిన మొత్తం ఏడు గ్రూపులు 10 రోజుల వ్యవధిలో ఐదు దేశాలకు వెళ్తాయి. ఈ మేరకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ శనివారం అధికారికంగా ప్రకటించింది.

## తుర్కియే బ్రాండ్స్ అమ్మకాలను నిలిపివేసిన మింత్ర, అజియో




ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్‌కు తుర్కియే మద్దతు తెలిపిన విషయం తెలిసిందే. మద్దతు ఇవ్వడంతోపాటు డ్రోన్లు, ఆయుధాలను కూడా సరఫరా చేసింది. దీంతో తుర్కియేపై భారత ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు. ప్రస్తుతం నెట్టింట 'బాయ్‌కాట్ తుర్కియే' ట్రెండ్ అవుతోంది. ఆ దేశ వస్తువులను భారత్‌లో నిషేధించాలన్న డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో దేశీయ వ్యాపారులు తుర్కియేతో వాణిజ్య సంబంధాలను తెంచుకునే దిశగా అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలో ఇప్పటికే పలువురు వ్యాపారులు తుర్కియే యాపిల్స్, ఇతర వస్తువుల విక్రయాన్ని నిలిపివేసిన విషయం తెలిసిందే. తాజాగా ఈ జాబితాలోకి ప్రముఖ ఆన్‌లైన్ షాపింగ్ సంస్థలు మింత్ర , అజియో వచ్చి చేరాయి. తమ ప్లాట్‌ఫామ్‌ల నుంచి తుర్కియేకి చెందిన వస్త్ర బ్రాండ్లను తొలగించాయి. గత వారం నుంచి ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఫ్లిప్‌కార్ట్‌కు చెందిన ప్రముఖ ఆన్‌లైన్ ఫ్యాషన్ పోర్టల్ మింత్రా తెలిపింది. రిలయన్స్‌కు చెందిన ఆన్‌లైన్ ఫ్యాషన్ పోర్టల్ అజియో కూడా తుర్కియేకి చెందిన ప్రముఖ వస్త్ర బ్రాండ్లయిన కోటాన్, ఎల్‌సీ వైకికి, మావి వంటి వాటి అమ్మకాలను తమ సైట్‌లో నిలిపివేసింది. అంతేకాకుండా, తుర్కియేలో తమ సంస్థ కార్యకలాపాలను కూడా మూసివేసినట్లు రిలయన్స్ అధికారి ఒకరిని ఉటంకిస్తూ వరుస కథనాలు వస్తున్నాయి.



# ప్లాట్‌ఫామ్ టికెట్ ఎందుకు తీసుకోవాలి

ఇండియాలో రైళ్లలో వెళ్లే సంఖ్య ఎక్కువే. సుదూర ప్రాంతాలకు వెళ్లాలనుకునే వారు రైళ్లను ఎంచుకుంటారు. ప్రతీ రోజు కోట్లాది మంది ప్రజలు రైళ్లలో ప్రయాణం చేస్తుంటారు. సాధారణంగా ప్రజలు తమ గమ్యస్థానాలకు చేరుకునేందుకు రైల్వేస్టేషన్‌కు వెళ్తుండగా.. మరికొందరు వారిని సాగనంపేందుకు స్టేషన్లకు వెళ్తుంటారు. అయితే రైల్లో ప్రయాణం చేయని వ్యక్తులు తప్పనిసరిగా ఫ్లాట్ ఫామ్ టికెట్ తీసుకోవాల్సి ఉంటుంది. ఇది దశాబ్దాల నుంచి ఉంటున్న నిబంధన. ప్రస్తుతం రైల్వే స్టేషన్లలో ఫ్లాట్ ఫాం టికెట్ ధర రూ.10. ఈ టికెట్‌ను తీసుకుంటే దాదాపు రెండు గంటల పాటు రైల్వే స్టేషన్‌లలో ఉండొచ్చు. ఇంతకీ ఫ్లాట్ ఫాం టికెట్ కచ్చితం ఎందుకు.. ఒకవేళ ఈ టికెట్‌ను తీసుకోకపోతే ఏం జరుగుతుంది. ఫ్లాట్ ఫామ్ టికెట్ వెనక అసలు ఉద్దేశం ఏంటో ఇప్పుడు చూద్దాం.

ఫ్లాట్ ఫామ్ టికెట్ ప్రధాన ఉద్దేశం.. ఫ్లాట్ ఫామ్ టికెట్ ప్రధాన ఉద్దేశం రైల్వే స్టేషన్‌లో రద్దీని తగ్గించడమే. రైళ్లల్లో ప్రయాణం చేయని వ్యక్తులు వారి బంధువులను సాగనంపేందుకు స్టేషన్లకు వస్తుంటారు. ఈ క్రమంలో రైల్వే స్టేషన్లలో రద్దీ అధికంగా ఉంటుంది. రద్దీని నివారించడానికే ఫ్లాట్‌ఫామ్ టికెట్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. 1950 నుంచి ఈ విధానం అమలులో ఉంది. రద్దీని నియంత్రించడానికి, భద్రతను పెంపొందించడానికే ఈ విధానాన్ని రూపొందించారు. న్యూఢిల్లీ, హౌరా, చెన్నై సెంట్రల్ వంటి పెద్ద స్టేషన్‌లలో రోజుకు లక్షలాది మంది ప్రయాణిస్తుంటారు. వీరిని సాగనంపేందుకు చాలా మంది వస్తుంటారు. ఈ క్రమంలో ఫ్లామ్‌ఫామ్‌ను టికెట్‌ను కచ్చితం చేశారు. ఈ టికెట్ లేకుండా ప్రవేశిస్తే రద్దీ అధికమయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ టికెట్ తీసుకున్న వారి వివరాలు రికార్డు అవుతాయని.. అనుమానాస్పద కార్యకలాపాలను గుర్తించడంలో సహాయపడుతుందని రైల్వే అధికారులు చెబుతున్నారు.

టికెట్ తీసుకోకపోతే జరిగే పరిణామాలు..ఫ్లాట్‌ఫామ్ టికెట్ లేకుండా రైల్వే స్టేషన్‌లోకి ప్రవేశిస్తే జరిమానా తప్పదు. భారత రైల్వే చట్టం 1989, సెక్షన్ 55 ప్రకారం ఫ్లాట్ ఫామ్ టికెట్ లేకుండా ప్రవేశం నిషేధం. ఫ్లాట్‌ఫామ్ టికెట్ లేని వారు టికెట్ చెకింగ్ సిబ్బందికి చిక్కితే..రూ.250 నుంచి రూ.500 వరకు జరిమానా విధించే అవకాశం ఉంటుంది. జరిమానాను చెల్లంచని పక్షంలో చట్టమైన చర్యలు తీసుకునే ఛాన్స్ ఉంది. లేదా స్టేషన్ నుంచి బయటకు పంపించేస్తారు. అంతే కాకుండా టికెట్ లేని వ్యక్తులను అనుమానాస్పదంగా భావించి వారిని విచారించే అవకాశమూ ఉంటుంది. అయితే కొన్ని రైల్వేస్టేషన్‌లలో టికెట్ కౌంటర్లు లేక, ఆన్‌లైన్ టికెట్ సౌలభ్యం సరిగా అందుబాటులో లేకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారనే ఫిర్యాదులు కూడా ఉన్నాయి.

ఈ టికెట్ నుంచి మినాహాయింపు ఎవరికంటే..ఫ్లాట్‌ఫామ్ టికెట్ విషయంలో పలువురికి మినహాయింపులు కూడా ఉన్నాయి. వికలాంగులు, వృద్ధులు, అత్యవసర పరిస్థితుల్లో వచ్చిన వారు ఆర్‌పీఎఫ్ అనుమతితో ఫ్లాట్‌ఫామ్ పైకి వెళ్లే వెసులుబాటు ఉంటుంది. కరోనా సమయంలో (2020-2022) రద్దీని తగ్గించేందుకు ఫ్లాట్‌ఫామ్ టికెట్ విక్రయాలను తాత్కాలికంగా నిలిపివేశారు. కరోనా అనంతరం ఫ్లాట్ ఫామ్ టికెట్ యధావిధిగా ప్రారంభమయ్యాయి. యూటీఎస్ యాప్ ద్వారా కూడా ఫ్లాట్‌ఫామ్ టికెట్‌ను కొనుక్కునే వెసులుబాటును కల్పించింది రైల్వే శాఖ.

ప్రజలు ఏమంటున్నారు.ాగా.. ఫ్లాట్‌ఫామ్ టికెట్‌కు సంబంధించి ప్రజల నుంచి మిశ్రమ స్పందనలు వచ్చాయి. రద్దీని తగ్గించేందుకు ఫ్లాట్‌ఫామ్ టికెట్‌లు ఉపయోగపడతాయని.. కానీ చిన్న స్టేషన్‌లలో ఈ టికెట్ అవసరం లేదని కొందరు చెబుతుండగా... టికెట్ కౌంటర్ల వద్ద క్యూలు, ఆన్‌లైన్ సమస్యల వల్ల ఇబ్బందులు పడుతున్నట్లు మరికొందరు చెబుతున్నారు.ఫ్లాట్‌ఫామ్ టికెట్ అనేది రైల్వేస్టేషన్‌లో రద్దీని, భద్రతా పరమైన సమస్యలను నియంత్రించేందుకు రూపొందిన విధానం. ఈ టికెట్‌ను తీసుకోకపోతే జరిమానా తప్పదు. అలాగే ఈ విధానాన్ని మరింత సులభతరం చేసేందుకు ఆన్‌లైన్ సౌకర్యాన్ని మెరుపరిస్తే ప్రజలకు ఇబ్బందులు అవకాశం ఉంటుంది. ఈ టికెట్ విధానం ద్వారా రైల్వే వ్యవస్థ సామర్థ్యాన్ని, భద్రతను కాపాడుతూనే ప్రయాణికుల సౌలభ్యాన్ని కూడా పరిగణలోకి తీసుకోవాల్సి అవసరం ఉంది.



# బిజినెస్



## బ్యాడ్ న్యూస్

బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్ల రూపేణా డబ్బు పొదుపు చేసిన వారికి బ్యాడ్ న్యూస్ చెబుతున్నాయి దేశ వాణిజ్య బ్యాంకులు. ఇప్పటికే సవరించిన వడ్డీ రేట్లు అమల్లోకి వచ్చేశాయి.

ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ఇచ్చే వడ్డీని ఇప్పుడు బ్యాంకులు తగ్గిస్తున్నాయి. ఇప్పటికే ప్రముఖ బ్యాంకులు సదరు వడ్డీ రేట్లను సవరించాయి. సవరించిన రేట్లు అమల్లోకి వచ్చేశాయి కూడా. ప్రైవేటు రంగ బ్యాంకింగ్ దిగ్గజం హెచ్‌డీఎఫ్‌సీ తగ్గించిన వడ్డీ రేట్లను ఏప్రిల్ 1 నుంచే అమల్లోకి తీసుకురాగా, ప్రభుత్వరంగ అతిపెద్ద బ్యాంక్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అమృత్ కలశ్ పేరిట అందిస్తున్న స్పెషల్ డిపాజిట్ స్కీమ్‌ను మార్చి 31తో నిలిపివేసి చేతులు దులుపుకుంది. 2023 ఏప్రిల్ నుంచి 400 రోజుల కాలపరిమితితో ఈ డిపాజిట్ స్కీమ్‌ను ఎస్బీఐ అందించేది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (%=దీ×%) ద్రవ్య విధాన కమిటీ సమావేశం 2025 ఏప్రిల్ 7-9 తేదీల్లో జరగనున్న సంగతి తెలిసిందే. ఈ సమావేశంలో రెపో రేటు మరికొంత తగ్గింపుపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని అంచనాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో, మూడు ప్రముఖ బ్యాంకులు హెచ్‌డీఎఫ్‌సీ, యెస్ బ్యాంకు, పంజాబ్ అండ్ సింద్ బ్యాంకు తమ ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లను తగ్గించాయి. ఏప్రిల్ 3, 2025 నాటికి, ఈ బ్యాంకులు కొన్ని నిర్దిష్ట గడువులపై వడ్డీ రేట్లను 25 నుంచి 50 బేసిస్ పాయింట్ల వరకు (1 బేసిస్ పాయింట్ = 0.01 శాతం) తగ్గించినట్లు ప్రకటించాయి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ రెండు ఎంపిక చేసిన కాలవ్యవధుల డపాజిట్లపై ఎఫ్‌డీ రేట్లను తగ్గించింది. 35 నెలల కాలవ్యవధి కలిగిన ఎఫ్‌డీపై 35 బేసిస్ పాయింట్లు, 55 నెలల ఎఫ్‌డీపై 40 బేసిస్ పాయింట్లు మేర కోత పెట్టింది. ఇకపై ఈ రెండు కాల వ్యవధులపై రూ.3 కోట్ల లోపు రిటైల్ డిపాజిట్లపై గరిష్ఠంగా 7 శాతం మాత్రమే వడ్డీ లభించనుంది. సీనియర్ సిటిజన్లకు 50 బేసిస్ పాయింట్లు అదనం. 21 నెలల కాలవ్యవధిపై మాత్రం అత్యధికంగా 7.25 శాతం వడ్డీని అందిస్తోంది.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## పీఎం మోదీ ఏడాదిలో 300 రోజులు తినే మఖానా స్పెషల్

ఎండాకాలంలో ఆరోగ్యంగా ఉండేందుకు ఆహారం, పానీయాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. అలాగే ఈ పదార్థాన్ని కూడా రోజువారీ ఆహారంలో భాగం చేసుకుంటే మంచిదని కొద్ది మందికే తెలుసు. అదే సూపర్ ఫుడ్ అని పిలిచే మఖానా. వీటినే తామరగింజలు అని కూడా అంటారు. సాధారణంగా అందరూ మఖానాను అల్పాహారంగానే తీసుకుంటారు. ఇలా చిరుతిండిగా తినే బదులు వేసవి కాలంలో మఖానా రైతా తిని చూడండి. ఎండలకు నీరసించిపోకుండా ఎంత ఉత్సాహంగా ఉంటారో మీకే తెలుస్తుంది. ప్రధాని మోదీ కూడా ఈ రెసిపీని ఏడాదిలో 300 రోజులు తినడం వల్లే ఆరోగ్యంగా ఉండగలుగుతున్నానని అంటున్నారు. మరి, ఆలస్యమెందుకు. పెరుగుతో తయారు చేసే మఖానా రైతా తయారీ విధానం, ఆరోగ్య ప్రయోజనాల గురించి తెలుసుకుందామా..

కావాలసిన పదార్థాలు:
పెరుగు- 2 కప్పులు
మఖానా- ఒక కప్పు
జీలకర్ర పొడి- తగినంత
ఉప్పు- తగినంత
కారం- 2 టేబుల్ స్పూన్లు

తయారీ విధానం:మఖానా రైతా చేయడానికి ముందుగా ఒక గిన్నెలో పెరుగు తీసుకోండి. అందులో మఖానా వేసి, జీలకర్ర పొడి, రుచికి తగిన ఉప్పు, కారం వేసి బాగా కలపండి. ఇప్పుడు పైన సన్నగా తరిగిన కొత్తిమీర వేయండి. అంతే.. ఎంతో రుచికరమైన, పోషకాలున్న మఖానా రైతా తయారైపోతుంది. దీనిని వేసవిలో తరచూ తింటే శరీరం హైడ్రేటెడ్‌గా ఉంటుంది. శరీరంలో వేడి తగ్గించి చల్లబరుస్తుంది.

మఖానా ఆరోగ్య ప్రయోజనాలు:కడుపు ఆరోగ్యంపెరుగులో కడుపు ఆరోగ్యానికి మేలు చేసే ప్రోబయోటిక్స్ పుష్కలంగా ఉంటాయి. దీన్ని రోజూ క్రమం తప్పకుండా వినియోగిస్తే జీర్ణక్రియ ప్రక్రియ సులభతరం చేస్తుంది. ఇక మఖానాలోని ఫైబర్ కూడా కడుపు సమస్యలను తగ్గిస్తుంది. వేసవి కాలంలో ఈ రెండు పదార్థాలు కలిపిన రైతాను తీసుకోవడం వల్ల అజీర్ణం, మలబద్ధకం వంటి సమస్యలు తొలగిపోతాయి.

శక్తి- వేసవిలో ఎండలు శరీరంలోని శక్తిని చాలా వేగంగా హరించివేస్తాయి. చెమట రూపంలో శరీరంలోని నీరంతా బయటికి వచ్చేస్తుంది. త్వరగా డీహైడ్రేట్ అయిపోతారు. అందుకే పెరుగు, మఖానా కలిపిన రైతా తింటే తక్షణమే ఎనర్జీ వస్తుంది. మఖానాలో కార్బోహైడ్రేట్లు కూడా ఉంటాయి. పెరుగులోని కాల్షియం, ప్రోటీన్ వంటి పోషకాలు మఖానాతో కలిపి తిన్నప్పుడు మరింత ప్రభావంతంగా పనిచేస్తాయి. శరీరానికి వెంటనే శక్తినివ్వడంతో పాటు ఎముకలను బలంగా చేస్తాయి.

హైడ్రేషన్- వేసవిలో శరీరంలో నీరు ఎక్కువగా తీసుకోవాల్సి వస్తుంది. దాహం వేసిన ప్రతిసారీ నీళ్లు లేదా కూల్ డ్రింక్స్ బదులుగా పెరుగు తీసుకుంటే కడుపు చల్లగా ఉంటుంది. శరీరం డీహైడ్రేట్ కాదు.

కొలెస్ట్రాల్- ఈ రోజుల్లో చాలా మంది కొలెస్ట్రాల్ సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. అది తగ్గించుకోలేక నానా తంటాలు పడుతుంటారు. కొలెస్ట్రాల్ తగ్గించుకోకపోతే ఇతర వ్యాధులు చుట్టుముట్టే అవకాశం ఉంది. అందుకే ఈ సమస్యకు పరిష్కారంగా మఖానా తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్‌ను సులభంగా తగ్గించుకోవచ్చు. గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది.

మఖానాలో యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇందులోని



తక్కువ ప్రొటీన్, సోడియం బీపీ నియంత్రించేందుకు సహాయపడుతుంది. తద్వారా గుండెపోటు సమస్యలు రాకుండా నివారించవచ్చు. ఇందులో గ్లైసెమిక్ స్థాయి కూడా తక్కువే కాబట్టి డయాబెటిస్ పేషెంట్లకు మరీ మంచిది. ఇందులోని సహజ ఆస్ట్రిజెంట్ లక్షణాలు కిడ్నీల పనితీరును మెరుగుపరుస్తాయి. అలాగే ఎముకలను దృఢంగా చేస్తాయి. కాబట్టి, ఈ అల్పాహారాన్ని మీరు కూడా ఇప్పటినుంచి రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం మర్చిపోవద్దు.

## వంకాయ కూర అంటే ఇష్టమా.. ముందుగా ఇది తెలుసుకోండి..



వంకాయ కూర.. పేరు వింటేనే చాలా మందికి నోరూరుతుంది. వంకాయతో చేసే వివిధ రకాల కూరలను భోజనప్రియులు ఎంతో ఇష్టంగా భుజిస్తారు. వంకాయ కూర మీద ఎన్నో సామెతలు కూడా ఉన్నాయి. అంత ఫేమస్ మరి వంకాయ. అంతేకాదండోయ్.. వంకాయ టేస్ట్ పరంగానే కాదు.. ఆరోగ్యపరంగానూ భేష్ అని ఆరోగ్య నిపుణులు చెబుతుంటారు. అయితే, ఇక్కడో చిన్న కండీషన్ అప్లై కూడా చేస్తున్నారు. వంకాయ ఇష్టంగా తినేవారు ఇది తప్పకుండా తెలుసుకోవాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. అవును, వంకాయతో ఆరోగ్య ప్రయోజనాలతో పాటు.. అనారోగ్య సమస్యలు కూడా ఉన్నాయి. వాటి విషయంలోనే కాస్త జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. ముఖ్యంగా వంకాయ కూరతో అన్నం తిన్న తరువాత కొన్ని పదార్థాలు తీసుకోవద్దని వైద్య నిపుణులు చెబుతున్నారు. పొరపాటున వాటిని తీసుకుంటే.. దీర్ఘకాలంలో అనారోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు. మరి వంకాయ తిన్న తరువాత వేటిని తీసుకోవద్దో ఈ కథనంలో తెలుసుకుందాం..

వంకాయతో పాటు వీటిని అస్సలు తీసుకోవద్దు..వంకాయ కూరతో ఆహారం తిన్న తరువాత పొరపాటు కూడా పాలు తీసుకోకూడదని చాలా అధ్యయనాలు చెబుతున్నాయి. వంకాయను పాలను వెంటవెంటనే తీసుకోవడంతో వలన జీర్ణ సంబంధిత సమస్యలు ఏర్పడుతాయట. వాస్తవానికి పాలు జీర్ణం కావడానికి కాస్త ఎక్కువ సమయం పడుతుంది. అప్పటికే మనం తిన్న వంకాయలో ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. ఇటు ఫైబర్ కంటెట్.. అటు పాలను ఒకేసారి తీసుకోవడం వలన ఈ రెండూ జీర్ణమవడానికి ఇబ్బందిగా ఉంటుంది. ఫలితంగా మలబద్దకం, కడుపు నొప్పి వచ్చే ప్రమాదాలు ఉన్నాయి. వీటితో పాటు ఇతర జీర్ణ సమస్యలు కూడా వచ్చే అవకాశం ఉంది.బ్రేక్‌ఫాస్ట్‌తో పాటు పాలు తీసుకోవచ్చు. అప్పుడు పెద్దగా సమస్య ఉండదు. కానీ, అన్నం, వంకాయ కూర, పచ్చడి, పప్పుతో కూడిన భారీ భోజనం చేసిన తరువాత పాలు తీసుకోకూడదు. ఈ సమయంలో పాలు తాగితే జీర్ణ సమస్యలు వస్తాయి. పాలలో కొవ్వు శాతం ఎక్కువగా ఉంటుంది. అది జీర్ణం కావడానికి సమయం పడుతుంది. ఇక చాలా మంది వంకాయ కూరతో అన్నం తిన్న తర్వాత పెరుగు తింటుంటారు. ఇలా చేయడం కూడా సరైనది కాదని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇవి రెండు కూడా వ్యతిరేక స్వభావాలను కలిగి ఉంటాయి. పెరుగు చల్లటి స్వభావం కలిగి ఉంటుంది. వంకాయ వేడి స్వభావాన్ని కలిగి ఉంటుంది. ఫలితంగా జీర్ణ సమస్యలు అధికమవుతాయి.

టీ, కాఫీ కూడా..చాలా మంది టిఫిన్ లేదా భోజనం చేసిన తర్వాత కాఫీ లేదా టీ తాగుతారు. ఇది కూడా ఆరోగ్యానికి హానీ తలపెడుతుంది. ఇక వంకాయతో చేసిన ఆహారం తిన్న తరువాత కాఫీ గానీ, టీ గానీ తాగితే తీవ్ర అనారోగ్య సమస్యలు ఏర్పడే అవకాశం ఉంది. టీ టానిన్ రిచ్ డ్రింక్. వంకాయతో అన్నం తిన్న తరువాత టీ తాగడం వల్ల శరీరం పోషకాలను గ్రహించలేని పరిస్థితి ఏర్పడుతుంది. దీంతో శరీరానికి కావాల్సిన పోషకాలు అందకుండా పోతాయి. అందుకే.. వంకాయ తిన్న తరువాత టీ, కాఫీ అస్సలు తాగకండి.

మాంసం, వంకాయ..చాలా మంది వంకాయతో మాంసం కలిపి వండుతారు. కానీ, అలా చేయొద్దని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ రెండు ఆహారాలు కలిపి తినడం వల్ల జీర్ణ సమస్యలు ఎక్కువ అవుతాయి. కడుపు ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలు అధికమవుతాయి. అందుకే ఈ ఫుడ్ కాంబినేషన్‌కు ఎంత దూరంగా ఉంటే అంత ఉత్తమం అని చెబుతున్నారు. ఇక ముఖ్యంగా రక్తహీనత సమస్యతో బాధపడేవారు వంకాయలు తినకూడదని చెబుతున్నారు. వంకాయ తింటే శరీరంలో రక్తం ఏర్పడే ప్రక్రియను ప్రభావితం చేస్తుందట. అందుకే.. రక్తహీనత సమస్యతో బాధపడేవారు వంకాయను తినొద్దని సూచిస్తున్నారు.

# సహాయనిధి పథకం సరళతరం చేయాలి..






**ప్రైవేటు ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలి..**

**నిధి మంజూరు పరిమితిని ప్రభుత్వం ఎత్తివేయాలి..**

**84 మంది లబ్ధిదారులకు రూ.32.25లక్షల విలువచేసే చెక్కులు అందించిన ఎమ్మెల్యే.**

**కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు.**

**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జూన్ 15/అక్షరం న్యూస్ -: :**

అత్యవసర పరిస్థితిలో సొంత ఖర్చులతో ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకున్న పేద వర్గాలకు ప్రభుత్వం ద్వారా అందించే ముఖ్యమంత్రి సహాయనిధి పథకాన్ని ప్రతి ఒక్కరు అందుకునేవిధంగా సులభతరం చేయాలని, పథకం అమలులో జరుగుతున్న జాప్యాన్ని నివారించాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యమంత్రి సహాయనిధి పథకానికి దరఖాస్తు చేసుకున్న 84మంది లబ్ధిదారులకు రూ.32.25లక్షల విలువచేసే చెక్కులను ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అయన అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ ఇప్పటివరకు నియోజకవర్గంలో 1505మందికి రూ.3.16కోట్ల విలువచేసే చెక్కులు అందించామని, 800 మందికి పంపిణి కావాల్సివుందన్నారు. మరో 310మంది రోగులకు నిమ్స్ ఆస్పత్రి ఎల్వోసీ ద్వారా ముందస్తు వైద్య ఖర్చులు మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. సిఎంఆర్ఎఫ్ దరఖాస్తుదారులు కొన్ని ఆస్పత్రులు ఇబ్బందులకు గురిచేస్తున్నాయని, ప్రాధమిక ఆమోదం విషయంలో తీవ్ర జాప్యం చేస్తున్నారని, కొన్ని ఆస్పత్రుల యాజమాన్యాలకు ఈ పథకంపై ఎలాంటి అవగాహన లేకపోవంతో



దరఖాస్తుదారులు నష్టపోవాల్సి వస్తోందని, వీరిపై ప్రభుత్వం చేర్యాలకు సిఫారసు చేయాలని కోరారు. నిధి మంజూరులో ప్రభుత్వం పరిమితి విధించడం సరికాదని తక్షణమే పరిమితి ఎత్తివేసి పూర్తి బిల్లును చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా సమితి సభ్యులు వాసిరెడ్డి మురళి, వి పూర్ణచందర్ రావు, కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, నాయకులు యూసుఫ్, ధర్మరాజు, రామారావు, అప్పారావు, కూచిపూడి జగన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల్లో సకల సౌకర్యాలు కల్పించేందుకు కృషి.

**డిగ్రీ కళాశాల భవనాల మరమ్మతులకు ఎమ్మెల్యే శంకుస్థాపన .**

**ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు .**

**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం /లక్ష్మీదేవిపల్లి/ జూన్ 15/అక్షరం న్యూస్ - :**

నియోజకవర్గంలోని ప్రతి ప్రభుత్వ విద్య సంస్థ, వసతి గృహాలలో సకల సౌకర్యాలు కల్పించి విద్యార్థులు, వైద్యసిబ్బంది ఇబ్బందులు తొలగించేందుకు కృషి చేస్తున్నామని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. మండల పరిధిలో శ్రీ రామ చంద్ర డిగ్రీ కళాశాలలో రూ.35 లక్షల పంచాయతి రాజ్ నిధులతో చేపట్టనున్న భవనాల మరమ్మతు పనులకు ఆదివారం కూనంనేని శంకుస్థాపన చేసి మాట్లాడారు. గత పాలకులు ప్రభుత్వ విద్యను నిర్లక్ష్యం చేశాయని, ఎలాంటి సౌకర్యాలు కల్పించకపోవడంతో పేద విద్యార్థులు విద్యకు దూరమయ్యే పరిస్థితులు నెలకొన్నాయని, ఈ పరిస్థితులను అధిగమించి విద్యాసంస్థలను బలోపేతం చేసేందుకు ప్రేత్యేక ద్రుష్టి సారించామని తెలిపారు. ప్రతి గ్రామంలో అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలు, ప్రభుత్వ విద్యసంస్థల్లో అదనపు తరగతి గదులు, ప్రహరీ గోడలు, విద్యుత్, త్రాగు నీరు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి జరుగుతోందని, ఇప్పటికే వివిధ పథకాల్లో మంజూరైన నిధులను పెద్దమొత్తంలో విద్యాసంస్థలకు కేటాయిస్తున్నామని తెలిపారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, ఎంపిడివో అంకుబాబు, ప్రిన్సిపల్ డాక్టర్ సి పద్మ, ప్రొఫెసర్ పూర్ణచందర్ రావు, విద్యుత్ శాఖా ఏ ఈ రఘురామయ్య, స్థానిక నాయకులు పెదబాబు, కూచిపూడి జగన్, పూనెం శ్రీను, కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీను, గౌస్ పాషా, కృష్ణ, మిర్యాల రాము, లగడపాటి రమేష్, రామారావు,



దేవరగట్ల రాంబాబు, హరి, మండే హన్మంతరావు, మంద వెంకటేశ్వర్లు, చారి, అఫ్సర్, అయూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లికార్జున స్వామిని దర్శించుకున్న మంత్రి వివేక్ వెంకటస్వామి



**ఓదెల/ పెద్దపల్లి జూన్15(అక్షరం న్యూస్)**

ఓదెల మల్లికార్జున స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్న తెలంగాణ రాష్ట్ర మైనింగ్ మరియు కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి వివేక్ వెంకటస్వామికి మంత్రి పదవి వస్తే స్వామివారికి 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కలు చెల్లించుకుంటానని ఓదెల గ్రామానికి చెందిన వివేక్ వెంకటస్వామి వీర అభిమాని ఓదెల మాజీ వార్డు సభ్యులు అల్లం సతీష్ మొక్కుకోవడంతో అల్లం సతీష్ కోరిక మేడకు మంత్రి వివేక్ వెంకటస్వామి ఆదివారం ఆలయానికి వచ్చి మొక్కలు చెల్లించుకున్నారు మంత్రి పదవి పొందిన మొదటి సారి ఆలయానికి వచ్చిన మంత్రి వివేక్ వెంకటస్వామికి ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయానికి ఆహ్వానించారు ఆలయ ప్రధాన అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు అర్చనలు చేయించి తీర్థ ప్రసాదాలు అందించారు అనంతరం ఆలయ ఈవో బి సదయ్య మంత్రిని శాలువతో సన్మానించి స్వామివారి చిత్రపటాన్ని అందించారు ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ మా నాన్న



వెంకటస్వామి కాక ఎంపిగా ఉన్నప్పటినుండి ఓదెల మల్లికార్జున స్వామి ఆశీస్సులు ఎప్పుడూ ఉండేదని అప్పటినుండి ఇప్పటివరకు మా కుటుంబానికి విడదీయలేని బంధం అని కాకా వెంకటస్వామి ఎప్పటికీ ఓదెల మండల ప్రజలకు గుర్తుండిపోయే వ్యక్తిని అదే బాటలో ప్రయాణిస్తూ వారి ఆశయాలను కొనసాగిస్తూ ముందుకు వెళతామని అదేవిధంగా మంత్రి అయిన నేను ఎంపీగా ఉన్న తన కుమారులు వంశీకృష్ణ తో కలిసి ఆలయానికి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తామని తెలిపారు అదేవిధంగా ఓదెల గ్రామంలో అనేకమంది మా అభిమానులు ఉన్నారని మీ అందరి కృషితో ఆలయానికి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి అయ్యేవిధంగా కృషి చేస్తానని తప్పకుండా ఆలయ అభివృద్ధికి తోడ్పడుతానని ఆ స్వామివారి దయ అందరిపై ఉందని ఆ కృపతోటే ఈరోజు నాకు మంత్రి పదవి రావడం జరిగిందని నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు అన్నారు

ఈ కార్యక్రమంలో మంత్రి వివేక్ వెంకటస్వామి వీర అభిమాని అల్లం సతీష్ మరియు. గుండేటి ఐలయ్య యాదవ్ మాజీ సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎస్పీ రాజయ్య గౌడ్ పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్ నాంసానిపల్లి మాజీ సర్పంచ్ ఇరవేణి శంకర్ ముదిరాజ్ ఆవుల ముత్తయ్య గోషిక రాజేశం బండి సది శ్రీధర్. బిక్షపతి వంగ రవీందర్ శ్రీనివాస్ సాతూరి రాజేశం ఆసమ్ ఎర్రయ్య శివ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరాభిమానులు పాల్గొన్నారు

# ఈ నెలాఖరులోగా స్థానిక సంస్థలకు ఎన్నికల షెడ్యూల్ రానుంది..

**రేపటి కేబినెట్ సమావేశంలో చర్చించాక ఎన్నికల తేదీ పై స్పష్టత ఇస్తాం...**

**రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**ప్రజలే కాంగ్రెస్ పార్టీకి బలగం..ప్రజలకు కాంగ్రెస్ పార్టీ నిత్యం వెన్నంటి ఉండే బలం..**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 16 (అక్షరంన్యూస్)

తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం మొదలు..అభివృద్ధి, సంక్షేమ పథకాల వరకు గత దశాబ్దకాలంగా పాలకులు చేయని పనులన్ని ప్రజా ప్రభుత్వం చేస్తున్నది..కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాటి నుండి అందిస్తున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధి పనులు ప్రజలలో అనుభవంలో ఉన్నాయి..
అబద్దాల పునాదుల మీద రాజకీయం చేస్తున్న పార్టీలకు ప్రజలు జరిగిన ఎన్నికలలో బుద్ధి చెప్పారు..ఇక రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో వారి పార్టీలను పూడ్చిపాతరేస్తారు..ప్రజలే కాంగ్రెస్ పార్టీకి బలగం..ప్రజలకు కాంగ్రెస్ పార్టీ నిత్యం వెన్నంటి ఉండే బలం..ఈరోజు కూసుమంచి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏదులాపురం మున్సిపాలిటీ, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి మండలాలకు చెందిన ముఖ్య నాయకులతో విడతల వారీగా సమావేశం నిర్వహించడం జరిగింది.

## మత్తు పదార్థాలకు దురంగ ఉండాలి..

**మత్తుతో జీవితాలను చిత్తు చేసుకోవద్దు..**

**ఎస్సై రామారావు**



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 16/ వైరా (అక్షరంన్యూస్)**

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి సత్ప్రవర్తనతో అందరితో మెలగాలి అని వైరా ఎస్సై పి రామారావు అన్నారు .ఆదివారం వైరా పోలీస్ స్టేషన్ నందు మత్తు పదార్థాలకు అలవాటు పడినవారికి ఆయన కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రామారావు మాట్లాడుతూ ఇప్పటికే మత్తుకు బానిసై మీ జీవితాలను ఆగం చేసుకున్నారని మరల మత్తుపదార్థంలో జోలికి పోవద్దని ఆయన హెచ్చరించారు. గంజాయి లాంటి మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మద్యం మత్తుతోపాటు గంజాయి మత్తుకు దూరంగా ఉండాలని, ఎంతో మంది యువత మత్తు పదార్థాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అలా మత్తుకు బానిసై బంగారు భవిష్యత్తును దూరం చేసుకోవద్దని ఆయన తెలిపారు. మండలంలో ఎక్కడైనా గంజయ్ విక్రయాలు జరుగుతున్న విషయం తెలిసిన పోలీసులు దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 1031రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అనుసంధానం ప్రారంభోత్సవం సందర్భంగా కార్యక్రమంలో రైతులందరూ పాల్గొని విజయవంతం చేయండి..

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 16/ తల్లాడ (అక్షరంన్యూస్)**

తల్లాడ మండల రైతు సోదర మరియు సోదరీమణులకు మండల వ్యవసాయ శాఖ అధికారి ఎండి తాజుద్దీన్ తెలియజేయునది ఏమనగానేడు సోమవారం మధ్యాహ్నం 3:00 గంటలకు, రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డితెలంగాణ రాష్ట్రంలోని 1031రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అనుసంధానం ప్రారంభోత్సవం చేయనున్నారు.ఈ సందర్భంగా రైతునేస్తం కార్యక్రమం ద్వారా మన రాష్ట్ర రైతులతో ముఖాముఖి పరస్పర సంభాషణ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యక్ష ప్రసారంగా జరుగుతుందని తెలియజేశారు.కావున తల్లాడ మండలంలోని రైతులు,నేడు అనగా16-06-2025) సోమవారం మధ్యాహ్నం 3:00 గంటలకు, తల్లాడ, మల్లారం మరియు కుర్నవల్లి రైతు వేదికలలో తప్పనిసరిగా హాజరై,ఈ కార్యక్రమాన్ని వీక్షించి విజయవంతం చేయాలని కోరారు.

## స్క్రూటినైజింగ్ కమిటీ మెంబర్ గా సినియర్ న్యాయవాది యర్రపాటి కృష్ణ నియామకం..



**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జూన్ 15/అక్షరం లీగల్ న్యూస్ - :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ స్క్రూటినైజింగ్ కమిటీ సభ్యుడిగా కొత్తగూడెం బార్ అసోసియేషన్ సభ్యుడు, సినియర్ న్యాయవాది యర్రపాటి కృష్ణ ను నియమిస్తు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఛైర్మన్ %ు% జిల్లా జడ్జి వసంత్ పాటిల్ ఉత్తర్వులు జారీ చేశారు. ముగ్గురు సభ్యులు గల ఈ కమిటీలో కృష్ణ తో పాటు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ యం.రాజేందర్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి కమిటీ సభ్యులు గా ఉంటారు. నియమాకపు ఉత్తర్వులను జిల్లా జడ్జి వసంత్ పాటిల్ నుండి అందుకుంటున్న యర్రపాటి కృష్ణ న్యాయవాది యర్రపాటి కృష్ణ మాట్లాడుతూ ఈ భాద్యతలు ఇచ్చిన జిల్లా జడ్జి వసంత్ పాటిల్, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ యం.రాజేందర్ కు కృతజ్ఞతలు తెలిపారు. యర్రపాటి కృష్ణ నియామకం పట్ల కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు జనపరెడ్డి గోపి కృష్ణ, కోశాధికారి కనకం చిన్ని కృష్ణ, న్యాయవాదులు జీయ ఉల్ హసన్, అంబటి రమేష్, మహమ్మద్ సాదిక్ పాషా, లక్కినేని దుర్గారావు, యెర్ర కామేష్, ఉప్పుశెట్టి సునీల్, దోడ్డ సామంత్, సంకుబాపన అనుదీప్, మారపాక రమేష్, వడ్లకొండ హరి,పగిడిపల్లి శ్రీకాంత్, షేక్ అంకుష్ పాష, ధరావత్ రాధ కృష్ణా, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# బస్ షెల్టర్ల నిర్మాణం అభినందనీయం...







**భద్రాద్రి యాడ్స్ సంస్థ మరిన్ని సేవాకార్యక్రమాలు చేపట్టాలి..**
**ప్రయాణికుల సౌకర్యార్థం నిర్మించిన బస్సు షెల్టర్లను ప్రారంభించిన ఎమ్మెల్యే .**
**కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని .**

**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / లక్ష్మీవిపల్లి / జూన్ 15/అక్షరం న్యూస్ :**
వివిధ ప్రాంతాలకు ప్రయాణించే ప్రయాణికుల సౌకర్యార్థం భద్రాద్రి యాడ్స్ సంస్థ స్వచ్ఛందంగా బస్సు సెల్టర్లను నిర్మించి ప్రజలకు అంకితం చేయడం అభినందనీయమని, ఈ సంస్థను ఆదర్శనంగా తీసుకొని ఇతర సంస్థలు, ఆర్థిక స్తోమత ఉన్న ప్రతి ఒక్కరు తమ సేవాకార్యక్రమాలు విస్తృతంగా కొనసాగించాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని చాతకొండ క్రాస్ రోడ్డు, ఇల్లందు, పాల్వంచ క్రాస్ రోడ్డులో భద్రాద్రి యాడ్స్ సంస్థ నిర్మించిన మూడు బస్సు షెల్టార్లను ఆదివారం కూనంనేని ప్రారంభించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ బస్సులకు వెచ్చివెండి ప్రయాణికుల ఇబ్బందులను గుర్తించి వారికి నీడ కల్పించాలనే సదుద్దేశంతో బస్సు షెల్టార్లను నిర్మించారని, వీటి నిర్వహణ భాధ్యత గ్రామపంచాయతీలకు, అధికారులకుంటుందన్నారు. నియోజకవర్గ పరిధిలోని 13 ప్రధాన సెంటర్లలో బస్సు షెల్టర్ల నిర్మాణంకోసం నిధులు మంజూరయ్యాయని, త్వరలో నిర్మాణాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, ఎంపిడివో అంకుబాబు, ప్రొఫెసర్ పూర్ణచందర్ రావు, విద్యుత్ శాఖా ఏఈ రఘురామయ్య, స్థానిక నాయకులు పెదబాబు, కూచిపూడి జగన్, పూనెం శ్రీను, గౌస్ పాషా, కృష్ణ, మిర్యాల రాము, లగడపాటి రమేష్, రామారావు, దేవరగట్ల రాంబాబు, హరి, మండే హన్మంతరావు, భద్రాద్రి యాడ్స్ సంస్థ వ్యవస్థాపకులు డేవిడ్ రాజు, నవీన్ రాజు పాల్గొన్నారు.

## టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబును కలిసి సన్మానం చేసిన ఓదెల యువత



**ఓదెల/ పెద్దపల్లి జూన్ 15 (అక్షరం న్యూస్)**
టిపిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమితులైన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సోదరుడు దుద్దిల్ల శ్రీను. బాబును కలిసి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు శ్రీను బాబు ప్రియ శిష్యుడు కాశిపాక ప్రశాంతు ఆధ్వర్యంలో పెద్దపెల్లి జిల్లా కేంద్రంలో శ్రీను బాబు కు స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు టిపిసిసి ప్రధాన కార్యదర్శి హెూదాలో మొదటిసారి విచ్చేసిన శీను బాబుకు ఘనంగా స్వాగత తోరణాలు ఏర్పాటు చేసి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఓదెల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పోషిక గణేష్ సంగే శివాజీ విజయ్ సంపత్ శ్రీకాంత్ రాజేష్ హరి సోను అజిత్ శివశంకర్ మహేష్ శివ బుచ్చిబాబు సంతోష్ తో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారుజిల్లా కేంద్రంలో శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు గారి సోదరుడు శ్రీ దుద్దిల్ల శ్రీను బాబు గారిని %ూజజ% ప్రధాన కార్యదర్శిగా నియమించబడ్డ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా నాయకులు శ్రీ దుదిల్ల శ్రీను బాబు గారి ప్రియ శిష్యుడు కాశిపాక ప్రశాంత్ గారి ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలో స్వాగతం పలికి ఘనంగా సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గోషిక గణేష్,సంగే శివాజీ, విజయ్,సంపత్,శ్రీకాంత్,రాజేష్,శివశంకర్,హరి,సోను బాబు,సాజిత్,మహేష్,సంతోష్,శివ,బుచ్చిబాబు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## రాజ్ మహమ్మద్ జాన్ బి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంప్ .

**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జూన్ 15/అక్షరం న్యూస్ –:**
ఆదివారం బుధరావుపేట బ్రిలియంట్ గ్రామర్ స్కూల్ ఇంగ్లీష్ మీడియం డైరెక్టర్స్ సహకారంతో రాజ్ మహమ్మద్ జాన్ బి మెమోరియల్ ట్రస్ట్ రుద్రంపూర్ వారి ఆధ్వర్యంలో వెంకట రామ నరసయ్య టీచర్ మరియు ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ లు ప్రారంభించారు . ఈ మెడికల్ క్యాంపులో ఖమ్మం శరత్ మాక్స్ విజన్ కంటి హాస్పిటల్ మరియు యశోద హాస్పిటల్ హైదరాబాద్ వారు 18 మంది వైద్య బృందం సంయుక్తంగా నిర్వహించిన మెగా మెడికల్ క్యాంపులో కంటి పరీక్షతోపాటు ఈసీజీ బొక్కల అరుగుదల సంబంధించిన టెస్టులు జనరల్ చెకప్ చేయడం జరిగింది. ఈ మెడికల్ క్యాంపులో బుధరావుపేట గ్రామ ప్రజలు చుట్టుపక్కన గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా రాజ్ మహమ్మద్ జాన్ బి మెమోరియల్ ట్రస్ట్ అధినేత పాషా జునైద్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నివసించే పేద ప్రజలకి ఇలాంటి మెడికల్ క్యాంపు లను ఏర్పాటు చేసి ప్రజలకు సేవ చేసే అవకాశం వచ్చినందుకు ఈ కార్యక్రమానికి సహకరించిన బ్రిలియంట్ గ్రామర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ సిబ్బందికి, ఖమ్మం శరత్ మాక్స్ విజన్ కంటి హాస్పిటల్ మరియు యశోద హాస్పిటల్ వారికి, బుధరావుపేట ప్రజలకి మరియు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ యూసఫ్ అలీ, ఫాతిమా, చాంద్ పాషా పాఠశాల సిబ్బంది బుధరావుపేట గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# వేములవాడలో కూల్చివేతలు ప్రారంభం

**వేములవాడ పట్టణంలో ప్రధాన రోడ్డు వెడల్పు ప్రక్రియ ఆదివారం ప్రారంభమైంది.**
**వేములవాడలో కూల్చివేతలు ప్రారంభం**



**వేములవాడ, జూన్ 15 :**
వేములవాడ పట్టణంలో ప్రధాన రోడ్డు వెడల్పు ప్రక్రియ ఆదివారం ప్రారంభమైంది. ఇందులో భాగంగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న నిర్మాణాల తొలగింపు చేపట్టారు. రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ముందుభాగం నుంచి మూలవాగు బ్రిడ్జి వరకు ప్రస్తుతం ఉన్న రోడ్డును 80 అడుగుల మేరకు విస్తరించేందుకు ప్రణాళిక సిద్ధం చేసిన అధికారులు, ఇందుకోసం రోడ్డుకు ఇరువైపులా సేకరించాల్సిన ఇళ్లు, భవనాలను గుర్తించారు. 240 మందికి పైగా నిర్వాసితులుగా గుర్తించిన ప్రభుత్వ యంత్రాంగం 2013 భూ సేకరణ చట్టం ప్రకారం ఇప్పటికే 60 మందికి పరిహారం చెల్లించింది. కొందరు రోడ్ల వెడల్పును సవాల్ చేస్తూ హైకోర్టును ఆశ్రయించగా వారికి సంబంధించిన చెక్కులను అధికారులు కోర్టులో డిపాజిట్ చేశారు. రోడ్ల వెడల్పుల్లో నష్టపరిహారం కోసం 47 కోట్ల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేయగా, సాధ్యమైనంత త్వరలో రోడ్ల వెడల్పు ప్రారంభించాలన్న లక్ష్యంతో ఆదివారం తొలుత స్థానిక పురపాలక సంఘానికి చెందిన మటన్ మార్కెట్ ప్రాంగణాన్ని జేసీబీ సహాయంతో అధికారులు కూల్చివేశారు. ప్రధాన రోడ్డు వెంబడి రాజరాజేశ్వర స్వామి దేవస్థానం సంబంధించిన వాణిజ్య సముదాయం ఉండగా దానిని సోమవారం కూల్చివేయనున్నారు. సోమవారం ఉదయం నుంచి మూడు నాలుగు రోజుల్లోగా రోడ్డుకు ఇరువైపులా సేకరించిన భవనాలను కూల్చివేసేందుకు అధికారులు సిద్ధమయ్యారు. ఇళ్లు, భవనాలు ఖాళీ చేయాల్సిందిగా ఇప్పటికే యజమానులకు అధికారులు నోటీసులు జారీ చేసినప్పటికీ ఇప్పటివరకు చాలామంది తమ ఇళ్లను ఖాళీ చేయకపోవడంతో సోమవారం తెల్లవారుజాము వరకు ఖచ్చితంగా ఖాళీ చేయాలంటూ అధికారులు ఆదివారం స్పష్టం చేశారు. లేనిపక్షంలో తామే బలవంతంగా తొలగించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇదిలా ఉండగా రోడ్ల వెడల్పులో భాగంగా కూల్చివేతల ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. మరోవైపు రాజన్న ఆలయం ముందు భాగం నుంచి మూలవాగు బ్రిడ్జి వరకు సోమవారం ఉదయం నుంచి 144 సెక్షన్ విధిస్తూ తహసీల్దార్ ఉత్తర్వులు జారీ చేశారు. రోడ్ల వెడల్పులో సేకరించిన ఇళ్లు భవనాలకు కూల్చివేతకు సంబంధించిన పనులు పర్యవేక్షించేందుకు పలు బృందాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. అయితే తాము ఇళ్లు ఖాళీ చేయకముందే బలవంతంగా కూల్చివేతకు సిద్ధం కావడం సరైనది కాదని, ముఖ్యంగా ఎన్నో ఏళ్లుగా నిర్వహిస్తున్న దుకాణాలను, వాటిలోని సామగ్రిని తరలించడానికి కొంత సమయం ఇవ్వాలని వ్యాపారులు కోరుతున్నారు.

## దుద్దిల్ల శ్రీను బాబును కలిసి సన్మానం చేసిన మార్క సతీష్ గౌడ్



**ఓదెల/ పెద్దపల్లి జూన్ 15 (అక్షరం న్యూస్)**
టిపిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమితులైన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సోదరుడు దుద్దిల్ల శ్రీను. బాబును కలిసి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఎన్ఎస్ యు ఐ జిల్లా నాయకుడు మార్గ సతీష్ గౌడ్ టిపిసిసి ప్రధాన కార్యదర్శి హెూదాలో మొదటిసారి విచ్చేసిన శీను బాబుకు ఘనంగా స్వాగత తోరణాలు ఏర్పాటు చేసి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఓదెల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఎన్ ఎస్ యు ఐ జిల్లా నాయకుడు మార్క సతీష్ గౌడ్

## అన్నదాతలకు తీపి కబురు!

**రైతు భరోసాపై చిగురిస్తున్న ఆశలు**
**సాగు భూమి అంతటికీ పెట్టుబడిసాయం**
**స్థానిక సంస్థల ఎన్నికల వేళ ప్రభుత్వం నిర్ణయం**
**20న పీఎం కిసాన్ యోజన సైతం**



వానాకాలం సీజన్‌కు సంబంధించి ప్రభుత్వం రైతులకు తీపి కబురు చెప్పే అవకాశాలు ఉన్నాయి. ఈ నెలాఖరులోగా స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూ ల్ రానుండటం, పల్లెలతో ముడిపడి ఉన్న ఎన్నికలు కావడంతో రైతుభరోసాను పూర్తిస్థాయిలో విడుదల చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది. ఈనెల 16న మధ్యాహ్నం క్యాబినెట్ మీటింగ్‌తో పాటు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో సీఎం రేవంత్‌రెడ్డి ముఖాముఖి కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ మేరకు సీఎం నిర్ణయం ప్రకటిస్తారని రైతులంతా ఎదురుచూస్తున్నారు.

స్థానిక సంస్థల్లో భాగమైన జిల్లాపరిషత్, మండలపరిషత్ పాలకవర్గాల ఎన్నికల అనంతరం గ్రామ పంచాయతీలకు సర్పంచ్, పట్టణాలకు మునిసిపల్ ఎన్నికలను నిర్వహించేందుకు ప్రభుత్వం సమాయత్తమవుతోంది. ఈ నేపథ్యంలో రైతుభరోసా సాయం మంజూరుపై రైతులు ఆశలు పెట్టుకున్నారు. గత యాసంగిలో కేవలం నాలుగు ఎకరాల వరకే ప్రభుత్వం రైతుభరో సా నగదును రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేసింది. దీంతో మిగతా రైతులంతా నిరుత్సాహం చెందారు. అయితే ఈసారి రైతుభరోసా కోసం పెద్ద మొత్తంలో నిధులు సమకూర్చుకొని ఎకరాలతో నిమిత్తం లేకుండా అందరి రైతుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేసిన అనంతరమే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలనే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు చర్చ సాగుతోంది.

ఉమ్మడి జిల్లాలో 11.56లక్షలకు పైగా పట్టాదారులు

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మొత్తం 21.50లక్షల ఎకరాలకు పైగా సాగు భూమి ఉండగా పట్టాదారులు 11,56,800 మంది వరకు ఉన్నారు. అందులో నల్లగొం డ జిల్లాలో 5,65,788 మంది పట్టాదారులు, యాదాద్రి జిల్లాలో 2,84,250 మంది, సూర్యాపేట జిల్లాలో 3,06,760 మంది పట్టాదారులు ఉన్నారు. వీరందరి బ్యాంకు ఖాతాల్లో రైతుభరోసా నగదు జమ చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. సాగుచేసే భూమి అంతటికీ పెట్టుబడి సాయం అందించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోనున్నట్టు తెలుస్తోంది. గతంలో ప్రభుత్వం ఏ మేరకు రైతుభరోసా ఇస్తుందనే దానిపై ఓ నిర్ణయానికి రాకపోవడంతో ప్రతీ సీజన్‌లో రైతులు ఆందోళనకు గురయ్యారు. గత ప్రభుత్వం రైతుల పాస్‌బుక్‌లో ఎంత భూమి ఉంటే అంత రైతుబంధు నగదును జమచేసింది. దీంతో గుట్టలు, వెంచర్ భూములకు సైతం పెట్టుబడి సాయం అందిందని నాడు కాంగ్రెస్ నాయకులు ఆందోళనలు నిర్వహించారు. గతం ప్రభుత్వ హయాంలో ప్రజాధనం వృథా అయిందని భావించిన ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లాలో డివిజన్ల వారీగా రైతుభరోసాపై అభిప్రాయ సేకరణ చేసింది. దీనిపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో ఇప్పటికీ ఎన్ని ఎకరాలకు పెట్టుబడి సాయాన్ని చెల్లిస్తారనేదానిపై స్పష్టత లేదు. గత రెండు రోజులుగా మాత్రం సాగు చేసే భూమి మొత్తానికి ఈ వారం రోజుల్లోపై రైతుభరోసా చెల్లిస్తామని ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకుందనే వార్తలు రావడంతో రైతుల్లో ఆశలు పెరిగాయి.

పీఎం కిసాన్ సమ్మాన్ యోజన ఈ వారంలోనే...

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కిసాన్ సమ్మాన్ యోజనకు సంబంధించిన పెట్టుబడి సాయం నగదు ఈ వారంలోనే రైతుల కు అందనుంది. ఈ నెల 20వ తేదీన కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే పీఎం కిసాన్ సమ్మాన్ యోజన సాయం రైతుల ఖాతాలో జమకానున్నాయి. ప్రతీ రైతు ఖాతాలో రూ.2వేలు జమ చేయనున్నారు. ఇన్‌కంట్యాక్స్(ఐటీ) చెల్లిస్తున్న రైతులకు మినహా, ఇతర సన్న, చిన్నకారు రైతులకు ఈ సాయం అందనుంది. కేంద్రప్రభుత్వం అమలు చేసే కిసాన్ సమ్మాన్ యోజనతో పాటు ఇతర పథకాలు దక్కాలంటే రైతులు ప్రత్యేకంగా ఆధార్‌కార్డు మాదిరిగా భూదార్ కార్డు కోసం వ్యవసాయశాఖను సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇప్పటి వరకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సుమారు 5లక్షల మంది వరకు రైతులు ఫార్మర్ ఐడీ రిజిస్ట్రేషన్ పూర్తిచేసుకున్నారు. ఈ వారంలోనే పీఎం కిసాన్ యో జన రానుండటంతో మిగతా 50శాతం పైగా రైతులు పెద్ద సంఖ్యలో భూదార్ కార్డు కోసం రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశాలు ఉన్నాయి.

పెట్టుబడి లేక రైతుల ఇక్కట్లు

ప్రతీ సీజన్‌లో చేతుల్లో పెట్టుబడి నగదు లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత బీఆర్ఎస్ హయాంలో ఎకరాకు రూ.5వేల చొప్పున ఏటా రూ.10వేలు పెట్టుబడి సాయంగా రైతుల బ్యాంక్ ఖాతాలో నగదు జమ అయ్యేవి. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఎకరాకు రూ.7,500 చెల్లిస్తామని హామీ ఇచ్చినా, అధికారంలోకి వచ్చాక నిధుల కొరత పేరుతో ఎకరాకు రూ.6వేల చొప్పున మొత్తం రూ.12వేలు చెల్లిస్తామని ప్రకటించింది. గత ఏడాది పార్లమెంట్ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం గత మాదిరిగానే ఎంత భూమి ఉన్న అంతా మేరకు రైతుల బ్యాంక్ ఖాతాల్లో రైతుభరోసా నగదు జమచేసింది. ఆ తరువాత మాత్రం రైతుభరోసా విషయంలో ప్రభుత్వం ఎటూ తేల్చుకోలేకపోయింది. ఈ ఏడాది జనవరి 26న మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేసి ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 72 మండలాల్లోని 72 గ్రామాల్లో రైతుభరోసాను నూటికి నూరుశాతం అమలు చేశారు. ఆ తరువాత ఉమ్మడి జిల్లా వ్యాప్తం గా కేవలం నాలుగు ఎకరాల వరకే ప్రభుత్వం రైతుభరోసాను విడుదల చేసింది. పెట్టుబడి సాయం అందకపోవడంతో గత యా సంగిలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రస్తుత వానాకాలం సీజన్‌లో పూర్తిస్థాయిలో రైతుభరోసా అమలు చేసేందుకు ప్ర భుత్వం సన్నాహాలు చేస్తుండంతో రైతులు ఉత్సాహంగా ఉన్నారు.

# 150 డాలర్లకు చమురు!

**ఇరాన్-ఇజ్రాయెల్ పోరుతో ఇప్పటికే 5 నెలల గరిష్ఠానికి..**
**ఇప్పుడు చమురు, సహజ వాయు క్షేత్రాలపైనా దాడులు**
**హోర్ముజ్ జలసంధిని మూసే దిశగా ఇరాన్ యోచన**
**ఈ పరిణామాలతో ధరాభారం మరింత పెరిగే ముప్పు**
**మన ఆర్థికవ్యవస్థపై తీవ్ర ప్రభావం.. ద్రవ్యోల్బణం పైపైకి!**



న్యూఢిల్లీ, జూన్ 15: ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధంతో ముడి చమురు ధర మళ్లీ సెగలు కక్కుతోంది. శనివారం ఒక్కరోజే బ్రెంట్ రకం పీపా (బ్యారెల్) చమురు ధర 13% పెరిగి 78 డాలర్లకు చేరింది. చమురు ధర గత ఐదు నెలల్లో ఈ స్థాయికి చేరడం ఇదే మొదటిసారి. ప్రస్తుతం 75 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఇజ్రాయెల్ తమపై దాడులు చేస్తున్న నేపథ్యంలో.. పర్షియన్ గల్ఫ్ నుంచి ప్రపంచదేశాలకు చమురు సరఫరాలో కీలకమైన హోర్ముజ్ జలసంధిని మూసేయాలన్న ప్రతిపాదనను ఇరాన్ పరిశీలిస్తోంది. అది జరిగినా.. లేక ఈ ప్రాంతంలో అమెరికాకు మిత్రుడైన సౌదీ అరేబియా చమురు క్షేత్రాలపై ఇరాన్ దాడులకు దిగినా పీపా చమురు ధర 120 నుంచి 150 డాలర్లకు చేరే ప్రమాదం ఉందని రాబో బ్యాంకు ఇంటర్నేషనల్ గ్లోబల్ స్ట్రాటజిస్ట్ మైఖేల్ ఇవిరీ ఇప్పటికే హెచ్చరించారు. ప్రస్తుత ధరతో పోలిస్తే ఇది 103 శాతం ఎక్కువ.

ఇదీ లెక్క..

యూఎస్ ఎనర్జీ ఇన్ఫర్మేషన్ అడ్మినిస్ట్రేషన్ గణాంకాల ప్రకారం.. ప్రపంచవ్యాప్తంగా రోజుకు సగటున 103 మిలియన్ బ్యారెళ్ల చమురు ఉత్పత్తి అవుతోంది. అందులో ఇరాన్ వాటా (రోజుకు) 32 లక్షల బ్యారెళ్లు. అందులో 15 నుంచి 20 లక్షల బ్యారెళ్లను ప్రపంచంలోని వివిధ దేశాలకు ఎగుమతి చేస్తుంది. అలాగే.. అమెరికా, రష్యా తర్వాత ప్రపంచంలోనే మూడో అతిపెద్ద సహజవాయు ఉత్పత్తిదారు ఇరాన్. రోజుకు సగటున 275 బిలియన్ క్యూబిక్ మీటర్ల సహజవాయువును ఆ దేశం ఉత్పత్తి చేస్తుంది. అంతర్జాతీయ ఉత్పత్తిలో అది దాదాపు 6.5 శాతం. ఇరాన్‌ప్రధాన ఆదాయ వనరులు.. ఈ చమురు, సహజవాయు నిక్షేపాలే. అందుకే.. ఆ దేశంపై యుద్ధంలో భాగంగా తొలి దశలో అణు, సైనిక స్థావరాలపై బాంబులు కురిపించిన ఇజ్రాయెల్ తాజాగా చమురు, సహజవాయు క్షేత్రాలపై దృష్టి సారించింది. అందులో భాగంగానే ఇరాన్‌లోని సౌత్ పార్స్ గ్యాస్ ఫీల్డ్‌పై డ్రోన్ దాడి చేసింది. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద సహజవాయు రిజర్వు. ఈ దాడితో ఇరాన్ ఆ క్షేత్రంలో సహజవాయు ఉత్పత్తిని పాక్షికంగా నిలిపివేయాల్సి వచ్చింది. ఫలితంగా 12 మిలియన్ క్యూబిక్ మీటర్ల మేర గ్యాస్ ఉత్పత్తి ఆగిపోయింది. ఇజ్రాయెల్ తన దూకుడును ఇలాగే కొనసాగించి ఇరాన్ ఇంధన క్షేత్రాలపై మరింత పెద్ద ఎత్తున దాడులు చేస్తే ఆ ప్రభావం అంతర్జాతీయ ముడిచమురు, సహజవాయు సరఫరా చైన్‌పై తీవ్రంగా పడే ప్రమాదం ఉందని ఇంధన రంగ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా.. ఖార్గ్ ఐలండ్ వంటివాటిపై దాడులు జరిగితే మరింత ప్రభావం ఉంటుందని హెచ్చరిస్తున్నారు.

హోర్ముజ్ జలసంధిని మూసేస్తే..

ప్రపంచ చమురు సరఫరాకు అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధిని మూసేసే ప్రతిపాదనను పరిశీలిస్తున్నామని.. ఇరాన్ పార్లమెంటు సభ్యుడు, ఐఆర్‌జీసీ సీనియర్ కమాండర్ సర్దార్ ఇస్మాయిల్ కౌసరి తాజాగా తెలిపారు. అదే జరిగితే చమురు ధరలు చుక్కలనంటే ప్రమాదం ఉంది. ఎందుకంటే.. ప్రపంచంలోనే చమురు ఉత్పత్తిలో అత్యంత కీలకమైన ఇరాక్, సౌదీ అరేబియా, ఇరాన్, యూఏఈ, ఓమన్ దేశాల నౌకలు రాకపోకలు సాగించేది ఈ జలసంధి గుండానే. ఆయా దేశాల నుంచి చైనా, భారత్, జపాన్, కొరియా దేశాల చమురు, ఎల్‌ఎన్‌జీ దిగుమతులకు ఇదే ప్రధాన ఆధారం. యూఎస్ ఎనర్జీ ఇన్ఫర్మేషన్ అడ్మినిస్ట్రేషన్ ప్రకారం.. ప్రపంచవ్యాప్తంగా నిత్యం వినియోగించే చమురులో 20శాతం, సహజవాయువులో 25%.. పర్షియన్ గల్ఫ్ నుంచి ఈ జలసంధి గుండానే బయటకు ప్రయాణిస్తుంది.

భారత్‌కు దెబ్బే..

ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య యుద్ధం వీలైనంత త్వరగా ముగిస్తే సరే.. లేకపోతే మన దేశానికీ తిప్పలు తప్పవు. ఎందుకంటే మన ముడి చమురు అవసరాల్లో 90 శాతం, గ్యాస్ అవసరాల్లో 50 శాతానికి దిగుమతులే దిక్కు. మన చమురు దిగుమతుల్లో ఇరాక్, సౌదీ అరేబియా, కువైట్, యూఏఈల వాటా సగం వరకు ఉంటుంది. ఇరాన్ హోర్ముజ్ జలసంధిని మూసివేస్తే ఈ సరఫరాలకు తీవ్ర వి?ఘాతం తప్పదు. అదే జరిగితే చమురు ధర భగ్గుమని మన ఆర్థిక వ్యవస్థపై ప్రభావం పడే ప్రమాదం ఉంది.

పీపా చమురు ధర రెండు డాలర్లు పెరిగినా చమురు కంపెనీలు అమ్మే ప్రతి లీటరు పెట్రోల్, డీజిల్‌పై రూ.2 ఆదాయం తగ్గుతుందని అంచనా. ఈ నష్టాలు తట్టుకునేందుకు ఆయిల్ కంపెనీలు మళ్లీ పెట్రోల్, డిజిల్ ధరలు పెంచక తప్పదు. చమురు సెగతో ద్రవ్యోల్బణం ఎగబాకడంతో పాటు ద్రవ్య లోటు కట్టుతప్పి జీడీపీ వృద్ధి రేటూ మసకబారే ప్రమాదం ఉంది. అప్పుడు ఆర్‌బీఐ వడ్డీ రేట్ల కోతలకు స్వస్తి చెప్పి.. ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేసేందుకు మళ్లీ వడ్డీ రేట్ల పెంపునకు దిగే అవకాశం ఉంది.

ఎగుమతులకూ ముప్పే

తాజా ఉద్రిక్తతలపై ఎగుమతిదారులూ బెంబేలెత్తిపోతున్నారు. గత ఏడాది హౌతీల దాడులతో ఎర్ర సముద్ర మార్గం మూసుకుపోవడంతో భారత ఎగుమతిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇప్పుడు ఇరాన్‌కు మద్దతుగా హౌతీలు మళ్లీ ఎర్ర సముద్రం మీదుగా ప్రయాణించే నౌకలపై ఎక్కడ దాడులు చేస్తారోనని భయపడుతున్నారు. ఈ దాడుల నుంచి తప్పించుకునేందుకు దక్షిణాఫ్రికా సమీపంలోని 'కేప్ ఆఫ్ గుడ్‌హోప్' మీదుగా నౌకలను మళ్లించాల్సి ఉంటుంది. అదే జరిగితే రవాణ ఖర్చులు 50% పెరిగిపోతాయి.




## ఈ నిబంధనలు తెలుసుకోండి..

ప్రస్తుత ప్రపచంలో ఎక్కువ మంది అప్పుల అప్పారావులే. ఖర్చులు ఆదాయాన్ని మించిపోయినప్పుడు ఎవరైనా అప్పులు చేయక తప్పదు. ఆరోగ్య బీమా లేకుండా ఆరోగ్యం దెబ్బతిన్నప్పుడు, ఇంటి రిపేర్లు, లేదా ఇతర అత్యవసర ఖర్చుల కోసం అప్పులు చేయక తప్పదు. ఈ రోజుల్లో చేబదులు ఇచ్చే వాళ్లు తక్కువ. అప్పుడు వ్యక్తిగత రుణాలే గతి.

బ్యాంకులు, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీల (ఎన్‌బీఎఫ్‌సీ) నుంచి వ్యక్తిగత (పర్సనల్) రుణాలు తీసుకునే వారి సంఖ్య రోజురోజుకీ పెరిగి పోతోంది. కొద్దిగా రిస్క్ ఉన్నా వడ్డీ రేటు కొద్దిగా ఎక్కువగా ఉండడంతో బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలు కూడా ఈ రుణాలు ఇచ్చేందుకు ఆసక్తి చూపిస్తున్నాయి. ప్రస్తుతం బ్యాంకు రుణాల్లో దాదాపు 36 శాతం ఈ రుణాలే. దీన్ని బట్టి బ్యాంకులు కూడా ఈ రుణాలపై ఎంత ఆసక్తితో ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. కాకపోతే కొన్ని అర్హతలకు లోబడి మాత్రమే బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలు ఈ రుణాలు ఇస్తాయి. ఆ అర్హతలు ఏమిటో తెలుసుకుందాం.

రుణ అర్హతలు: వ్యక్తిగత రుణాల మంజూరుకు ప్రతి బ్యాంకు, ఎన్‌బీఎఫ్‌సీ కొన్ని నిబంధనలు పాటిస్తుంది. ఈ అర్హతలు ఆయా సంస్థలను బట్టి వేరు వేరుగా ఉంటాయి. అయితే అన్ని సంస్థలు రుణం తీసుకునే వ్యక్తి కనీస ఆదాయం, క్రెడిట్ స్కోరు, వయసు, చేస్తున్న ఉద్యోగం, తీసుకునే రుణాన్ని ఎంత కాలంలో చెల్లిస్తాడు? అనే విషయాలను తప్పనిసరిగా చూస్తాయి. పై విషయాల ఆదారంగా వ్యక్తిగత రుణం తీసుకున్న వ్యకికి ఎంత రుణం మంజూరు చేయవచ్చు? ఆ రుణం తీసుకున్న వ్యక్తి ఆ రుణాన్ని సకాలంలో తిరిగి చెల్లించగలడా? లేదా? అనే అంశంపై బ్యాంకులు ఒక అవగాహనకు వస్తాయి. ప్రస్తుతం చాలా బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలు ఈ రుణాల మంజూరు ప్రక్రియను ఆన్‌లైన్ చేశాయి. ఆయా బ్యాంకుల వెబ్‌సైట్‌లోకి వెళ్లి మీ కేవైసీ వివరాలు, కావాల్సిన ఈఎంఐ ప్లాన్ ఎంటర్ చేస్తే వ్యక్తిగత రుణ మంజూరుకు మీకు అర్హత ఉన్నదీ, లేనిదీ బ్యాంకులు వీలైనంత త్వరగా తెలియజేస్తాయి. ఈ రుణాల కనీస వడ్డీ 10.5 శాతం నుంచి ప్రారంభమవుతుంది.

ప్రధాన అర్హతలు

21 నుంచి 50 సంవత్సరాల మధ్య వయస్కులై ఉండాలి

కనీస క్రెడిట్ స్కోర్ 700 పైన ఉండాలి

ఉంటున్న నగరాన్ని బట్టి కనీస నెలవారీ ఆదాయం

ఎన్నాళ్ల నుంచి ఆయా సంస్థల్లో పని చేస్తున్నారు

స్వయం ఉపాధా లేక ఉద్యోగమా?



ఇతర రుణాల చెల్లింపు భారమేమైనా ఉందా లేదా అనే అంశం

తెలుసుకోవడం ఎలా?

వ్యక్తిగత రుణాలకు మనకు అర్హత ఉందా? లేదా? అనే విషయం తెలుసుకోవడం పెద్ద కష్టమేమీ కాదు. ఇందుకు ప్రస్తుతం ఆన్‌లైన్‌లో అనేక ఫ్రీ టూల్స్ ఉన్నాయి. ఆ వెబ్‌సైట్లలోకి లాగిన్ అయి మీ వయసు, ఆదాయం, ఉద్యోగం, ఇప్పటికే ఉన్న అప్పుల వంటి వివరాలు నమోదు చేస్తే చాలు. మీరు ఎంత వ్యక్తిగత రుణానికి అర్హులో వెంటనే తెలిసిపోతుంది.

## మేఘాలయ హనీమూన్ మర్డర్‌లో మరో కార్నర్



మేఘాలయ హనీమూన్ మర్డర్ కేసులో మరో కొత్త అంశం బయటపడింది. పెళ్లయిన తొమ్మిది రోజులకే భర్తని హనీమూన్ పేరుతో మేఘాలయ తీసుకెళ్లి ప్లాన్ ప్రకారం హత్య చేయించిన నవ వధువు సోనమ్, ఆమె ప్రియుడుగా భావిస్తున్న రాజ్ కుష్వాహ కలిసి దిగిన ఫొటో ఒకటి బయటపడింది. వీరిద్దరూ ఎంతో హ్యాపీగా ఆ ఫొటోకి ఫోజులిచ్చారు. రాజా రఘువంశీ హత్య కేసు దర్యాప్తులో తాజాగా బయటపడ్డ ఈ కొత్త ఫొటో ఇండోర్‌లోని విజయ్ నగర్ ప్రాంతంలో తీశారని పోలీసులు తేల్చారు. మృతుడు రాజా రఘువంశీ అన్నయ్య సచిన్ రఘువంశీ ఈ ఫొటోపై స్పందించారు. వారిద్దరి మధ్య ఉన్న ప్రేమ.. వాళ్ల అన్ని ఫొటోల్లో స్పష్టంగా కనిపిస్తుందని అభిప్రాయపడ్డారు.

ఇలా ఉండగా, రాజా రఘువంశీ మర్డర్‌ని ప్లాన్ చేసి ఇంప్లిమెంట్ చేసిన నిందితులంతా ప్రస్తుతం పోలీస్ కస్టడీలో ఉన్నారు. ఈ హత్య కేసులో భాగమైన సోనమ్, రాజ్ కుష్వాహ, మరో ముగ్గురి రిమాండ్ వచ్చే బుధవారం ముగియనుంది. దీంతో పోలీసులు కోర్టు నుంచి అదనంగా మరో 3 రోజుల రిమాండ్ కోరవచ్చని పోలీసు వర్గాలు చెబుతున్నాయి. రాజాని అన్యాయంగా పొట్టనబెట్టుకున్న వీళ్లు, ఎవరో ఒక స్త్రీని హత్య చేసి శరీరాన్ని పూర్తిగా కాల్చి, ఆ డెడ్ బాడీ రాజా భార్య సోనమ్‌దిగా చూపించడానికి ప్లాన్ చేశారని మేఘాలయ పోలీసులు వెల్లడించారు. సోనమ్ కోసం తీవ్రమైన సెర్చ్ ఆపరేషన్ జరుగుతుండటంతో ఈ మర్డర్ ప్లాన్ చేశారు. అయితే, అదృష్టవశాత్తూ మరో అమాయకపు ప్రాణం బలి కాకుండా పోలీసులకు సోనమ్ చిక్కింది.

## విదేశీ వర్సిటీల క్యాంపస్‌లు ఇక ఇండియాలో

5 విద్యా సంస్థలకు యూజీసీ లెటర్ ఆఫ్ ఇంట్రెస్ట్ జారీ

న్యూఢిల్లీ, జూన్ 15: ఉన్నత విద్యాభ్యాసం కోసం అమెరికా, ఆస్ట్రేలియా, బ్రిటన్, కెనడా తదితర దేశాలకు వెళుతున్న భారతీయ విద్యార్థులు ఇక విదేశాలకు వెళ్లనక్కర్లేదు. త్వరలో ప్రసిద్ధ విదేశీ యూనివర్సిటీలు భారత్‌లో క్యాంప్‌సలు ఏర్పాటు చేసేందుకు రంగం సిద్ధమైంది. జాతీయ విద్యావిధానం-2020' అంతర్జాతీయకరణలో భాగంగా దేశంలో విదేశీ యూనివర్సిటీల ప్రవేశానికి కేంద్రం అనుమతినిచ్చింది. ఈ మేరకు సదరు విదేశీ యూనివర్సిటీలకు యూజీసీ ఆదివారం ముంబైలో జరిగిన ఓ కార్యక్రమంలో అధికారికంగా లెటర్ ఆఫ్ ఇంటరెస్ట్ (ఎల్వోఐ) అందజేసింది. ఈ కార్యక్రమంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, మహారాష్ట్ర సీఎం ఫడణవీస్, యూజీసీ తాత్కాలిక చైర్మన్ వినీత్ జోషి పాల్గొన్నారు. ఎల్వోఐ అందుకున్న సంస్థల్లో వెస్ట్రన్ ఆస్ట్రేలియా యూనివర్సిటీ అనుబంధ యూనివర్సిటీ ఆఫ్ యార్క్, యునైటెడ్ కింగ్‌డమ్ (బ్రిటన్)లోని యూనివర్సిటీ ఆఫ్ అబెర్డీన్, ఇల్లినాయిస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ - ఐఐటీ (అమెరికా), యూరోపియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ -ఎల్ఈడీ (ఇటలీ) ఉన్నాయి. సదరు సంస్థలు క్యాంప్‌సలు ఏర్పాటు చేసుకుని అడ్మిషన్లు ప్రారంభించడానికి 18 నెలల సమయం పడుతుంది.



# ఆ విమాన నిర్వహణ మేం చేపట్టలేదు

## స్పష్టం చేసిన తుర్కియే

న్యూఢిల్లీ, జూన్ 15: అహ్మదాబాద్‌లో విమానం కూలిన ఘటన నేపథ్యంలో.. ఎయిరిండియా విమానాల నిర్వహణలో టర్కిష్ టెక్నిక్ పాత్రపై అనుమానాలు తెలెత్తిన సంగతి తెలిసిందే. డ్రీమ్‌లైనర్ కూలిపోవడంలో టర్కిష్ టెక్నిక్ ప్రమేయం ఉందన్న ఆరోపణలు వచ్చాయి. ఇవన్నీ తప్పుడు ఆరోపణలని తుర్కియే స్పష్టం చేసింది. 'ఎయిరిండియా ప్యాసింజర్ విమానం టేకాఫ్ సమయంలో కూలిపోయింది. అయితే టర్కిష్ టెక్నిక్ అనే సంస్థ ఈ విమాన నిర్వహణను నిర్వహించిందనేది వాస్తవం కాదు' అని రిపబ్లిక్ ఆఫ్ తుర్కియే డైరెక్టరేట్ ఆఫ్ కమ్యూనికేషన్స్ సెంటర్ ఫర్ కౌంటర్ ఒక ప్రకటనలో పేర్కొంది. ఎయిరిండియాకు చెందిన ఏ ఒక్క బోయింగ్ విమానానికి కూడా టర్కిష్ టెక్నిక్ సంస్థ నిర్వహణ పనులు చేపట్టలేదని ఆ ప్రకటనలో వివరణ ఇచ్చింది.





2024-2025లో ఎయిరిండియా, టర్కిష్ టెక్నిక్ మధ్య కుదిరిన నిర్వహణ ఒప్పందాలు బీ777 వైడ్-బాడీ విమానాలకు మాత్రమేనని తెలిపింది. భారత్-తుర్కియే మధ్య సంబంధాలపై ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని ఆ దేశ అధికారులు పేర్కొన్నారు. కూలిపోయిన విమాన నిర్వహణను చేపట్టిన కంపెనీ గురించి తమకు తెలుసని, కానీ.. వివాదాల జోలికి వెళ్లకూడదనే ఉద్దేశంతో ఆ వివరాలు వెల్లడించడం లేదని చెప్పారు. తుర్కియేకు చెందిన ఒక ఏజెన్సీ ఎయిరిండియా విమాన నిర్వహణ బాధ్యతలు చేపట్టిందంటూ యోగా గురువు బాబా రామ్‌దేవ్ బహిరంగ వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో తుర్కియే ఈ వివరణ ఇచ్చింది.

# మంచి కొలెస్టరాల్, చెడు కొలెస్టెరాల్ మధ్య తేడా ఇదే

కొలెస్టరాల్.. ఈ పేరు చెబితే చాలు జనాలు వణికిపోతారు. అనారోగ్యానికి హేతువని అనుకుంటారు. అయితే, కొలెస్టరాల్ శరీరానికి ఎంతో అవసరమని వైద్యులు చెబుతున్నారు. కణజాలం తయారీకి, హార్మోన్‌ల ఉత్పత్తికి ఇది అవసరం. అయితే, కొలెస్టరాల్ స్థాయి హద్దులు దాటి పెరిగినప్పుడే గుండె పోటు మొదలు రకరకాల సమస్యలు మొదలవుతాయి.

నిపుణులు చెప్పేదాని ప్రకారం, శరీరంలో మంచి కొలెస్టరాల్, చెడు కొలెస్టరాల్ స్థాయిల మధ్య అసమతౌల్యం తలెత్తినప్పుడే అనారోగ్యం మొదలవుతుంది. రక్తనాళాల్లో అడ్డంకులు పేరుకుని చివరకు హార్ట్ డిసీజ్ స్ట్రోక్ వంటి తీవ్ర అనారోగ్యాల బారిన పడాల్సి వస్తుంది.

%యాదీచీ% ఛానల్ ఫాలో అవ్వండి

మంచి చెడు కొలెస్టరాల్ మధ్య తేడా ఇదే

మంచి కొలెస్టరాల్‌ను హైడెన్సిటీ లిపోప్రొటీన్ (హెచ్‌డీఎల్) అని కూడా అంటారు. రక్తంలో శరీరంలో అధికంగా ఉన్న కొవ్వులను తొలగించేందుకు హెచ్‌డీఎల్ ఉపయోగపడుతుంది. అధికంగా ఉన్న కొవ్వులు రక్తం ద్వారా లివర్‌లోకి చేరతాయి. అక్కడి నుంచి విసర్జితమవుతాయి. గుండె సంబంధిత సమస్యలు రాకుండా హెచ్‌డీఎల్ ఓ రక్షణ కవచంలా వ్యవహరిస్తుందని వైద్యులు వివరిస్తున్నారు.

చెడు కొలెస్టరాల్‌న లో డెన్సిటీ లిపో ప్రొటీన్ (ఎల్‌డీఎల్) అని పిలుస్తారు. ఇది రక్తనాళాల్లో పేరుకుపోయి ప్లాక్‌లు (అడ్డంకులు) ఏర్పడేలా చేస్తుంది. ఎల్‌డీఎల్ స్థాయిలో అధికంగా ఉన్నప్పుడు రక్తనాళాల్లో ఇన్‌ఫ్లమేషన్ మొదలవుతుంది. ఇది ఎథెరోస్క్లెరోసిస్‌కు దారి తీస్తుంది. చివరకు బాధితులు హార్ట్ ఎటాక్, స్ట్రోక్ బారిన పడతారు.



మంచి చెడు కొలెస్టరాల్‌ల మధ్య అసమతౌల్యం తొలగించాలంటూ కొన్ని నియమాలు తప్పనిసరిగా పాటించాలి. పండ్లు, కూరగాయలు, వివిధ రకాల పప్పు దినుసులు, పీచు పదార్థం అధికంగా ఉన్న ఆహారాలు ఎక్కువగా తినాలి. క్రమం తప్పకుండా కసరత్తులు చేస్తే శరీరంలో హెచ్‌డీఎల్ స్థాయిలు పెరిగి ఎల్‌డీఎల్ స్థాయిలు తగ్గుతాయి. రోజు కనీసం 150 నిమిషాల పాటు కసరత్తులు చేయాలి. మద్యపానం, ధూమపానం అలవాట్లను వదిలించుకోవాలి. బరువు నియంత్రణలో ఉంచుకోవాలి. ఈ జాగ్రత్తలతో చెడు కొలెస్టరాల్ ప్రభావాన్ని తగ్గించుకోవచ్చు

# ఏవీఎస్ రాజు జీవితం యువతకు స్ఫూర్తి




**మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు**

**ఏవీఎస్ రాజు జీవిత చరిత్ర.. స్టాండింగ్ టాల్, శిఖరాయమాణుడు పుస్తకాల ఆవిష్కరణ**

**శాంతా బయోటెక్ వరప్రసాద్ రెడ్డి, మాజీ మంత్రి అశోక్ గజపతి రాజు హాజరు**

హైదరాబాద్ సిటీ, జూన్ 15: నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఎన్‌సీసీ) వ్యవస్థాపకులు అల్లూరి వెంకట సత్యనారాయణ రాజు (ఏవీఎస్ రాజు) జీవితం యువతరానికి స్ఫూర్తిపాఠం అని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు అన్నారు. నిర్మాణ రంగంలో ఉన్నత ప్రమాణాలు నెలకొల్పిన ఏవీఎస్ రాజు ఆదర్శనీయుడని కొనియాడారు. పద్మశ్రీ పురస్కార గ్రహీత, ఎన్‌సీసీ అధినేత ఏవీఎస్ రాజు జీవిత చరిత్రపై వి.పట్టాభిరాం రాసిన 'స్టాండింగ్ టాల్' ఆంగ్ల పుస్తకాన్ని హైదరాబాద్‌లో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో మాజీ కేంద్రమంత్రి అశోక్ గజపతిరాజు ఆవిష్కరించారు. స్టాండింగ్ టాల్‌కు తెలుగు అనువాదం డి.చంద్రశేఖర్ రెడ్డి రాసిన 'శిఖరాయమాణుడు' పుస్తకాన్ని వెంకయ్య నాయుడు ఆవిష్కరించి తొలిప్రతిని శాంతా బయోటెక్ వ్యవస్థాపకుడు వరప్రసాద్ రెడ్డికి అందించారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ విలువలు పాటించడం ద్వారా వ్యాపార సామ్రాజ్యాలు నిలబడతాయి అనేందుకు ఏవీఎస్ రాజు జీవితం నిదర్శనం అన్నారు. నిర్మాణ రంగంలో రాజు సాధించిన విజయాలే కాక, దేశాభివృద్ధిలో ఆయన భాగస్వామ్యాన్ని కూడా ఈ పుస్తకాలు తెలియజేస్తాయని పేర్కొన్నారు.

%యాదీచీ% ఛానల్ ఫాలో అవ్వండి

ఏదైనా నిర్మాణం చేపట్టేటప్పుడు ఓ చెట్టును తొలగించాల్సి వస్తే దానికి బదులుగా మరికొన్ని మొక్కలు నాటించి రాజు ఆదర్శంగా నిలిచారని తెలిపారు. కంటి ఇన్‌ఫెక్షన్ బాధిస్తున్నా కార్యక్రమానికి హాజరైన వెంకయ్యనాయుడు.. నేచర్, కల్చర్ కలిస్తే బ్రైట్ ఫ్యూచర్ సొంతమంటూ తనదైన శైలిలో ప్రసంగించారు. మాజీ మంత్రి అశోక్ గజపతి రాజు మాట్లాడుతూ.. వ్యాపార రంగంలోనే కాక కుటుంబ జీవితంలోనూ ఏవీఎస్ రాజు విజేతగా నిలిచారని కొనియాడారు. శాంతా బయోటెక్ వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... సహనం, సహానుభూతి, ధార్మికసేవ వంటి సుగుణాలన్నింటితో మూర్తీభవించిన గొప్ప వ్యక్తి ఏవీఎస్ రాజు అని కొనియాడారు. ఇక, ఏవీఎస్ రాజుతో తనకున్న అనుబంధాన్ని వివరిస్తూ ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్ పంపిన సందేశాన్ని తెలంగాణ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రచారక్ లింగం శ్రీధర్ చదివి వినిపించారు. కాగా, పుస్తక రచయితలు పట్టాభిరాం, చంద్రశేఖర్ రెడ్డిని ఏవీఎస్ రాజు కుటుంబసభ్యులు సత్కరించగా.. ఏవీఎస్ రాజు దంపతులను వక్తలు సన్మానించారు. కనుమూరి బాపిరాజు, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, అల్లు అరవింద్ తదితర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బీసీ ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు కల్పించాలి

## ఎంపీ ఆర్.కృష్ణయ్య



చంపాపేట, జూన్ 15: కేంద్ర, రాష్ట్ర ఉద్యోగాల్లో బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని ఎంపీ, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. హస్తినాపురంలోని కేకే గార్డెన్‌లో బీడీఎల్ ఓబీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో ఖాళీగా ఉన్న 16లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని, పార్లమెంట్‌లో బీసీ బిల్లును ప్రవేశ పెట్టాలని కోరారు.

బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించేందుకు రాజ్యాంగ సవరణ చేయాల ని కోరారు. మండల్ కమీషన్, పార్లమెంట్ కమిటీ చైర్మన్ నాచియప్పన్ కమిటీ బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని సిఫారసు చేసిందన్నారు. అన్నిపార్టీల నేతలతో చర్చిస్తామని, త్వరలో బీసీలకు మంచిరోజులు రానున్నాయని చెప్పారు.

# కొత్తగా 120 కేజీబీవీల ఉన్నతీకరణ

**ఈ ఏడాది నుంచే ఇంటర్మీడియట్ తరగతులు**

**కృత్రిమమేధ సహా పలు కోర్సుల బోధనకు అనుమతి**

జగిత్యాల, మే 15 : రాష్ట్రంలోని పలు కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల (కేజీబీవీ)ను ఇంటర్మీడియట్ వరకు ఉన్నతీకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపగా.. సానుకూల స్పందన వచ్చింది. పేదరికంతో తల్లిదండ్రులు చదివించే స్తోమత లేక, మధ్యలో చదువు మానేసిన, బడి బయటి ఆడపిల్లలకు రెసిడెన్షియల్ విద్య అందించేందుకు 2005లో కేంద్ర ప్రభుత్వం కేజీబీవీలను నెలకొల్పింది. రాష్ట్ర వ్యాప్తంగా 495 కేజీబీవీలు ఉండగా.. గతంలోనే విడతల వారీగా 283 విద్యాలయాలను ఇంటర్మీడియట్ వరకు ఉన్నతీకరించారు. ఏటా ప్రతి కేజీబీవీలో 6వ తరగతిలో 40 సీట్లు, ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రతి గ్రూపులో 40 సీట్లకు ప్రవేశాలు నిర్వహిస్తున్నారు. 7, 8, 9, 10వ తరగతులు, ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో సీట్లు ఖాళీగా ఉంటేనే ప్రవేశాలు కల్పిస్తున్నారు. భోజనం, వసతి, నాణ్యమైన విద్య అందిస్తుండడంతో ఈ విద్యాలయాల్లో ప్రవేశాలకు తీవ్ర పోటీ నెలకొంది.

%యాదీచీ% ఛానల్ ఫాలో అవ్వండి

అదే సమయంలో కేజీబీవీల వాతావరణానికి అలవాటు పడిన బాలికలు పదో తరగతి తర్వాత సాధారణ జూనియర్ కళాశాలల్లో సర్దుబాటు కాలేక డ్రాపౌట్స్‌గా మారుతున్నారు. ఈ నేపథ్యంలోనే మరో 120 కేజీబీవీలను ఇంటర్మీడియట్ వరకు అప్‌గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయంతో కేజీబీవీల్లో ప్రస్తుతం పదో తరగతి పూర్తి చేసిన వారంతా ఉన్న చోటనే ఇంటర్మీడియట్ కూడా పూర్తి చేసే వెసులుబాటు కలగనుంది. ఈ సారి కృత్రిమ మేధ(ఏఐ)తోపాటు అకౌంటింగ్, కంప్యూటర్‌సైన్స్, ఎంపీహెచ్‌డబ్ల్యూ వంటి డిమాండ్ ఉన్న కోర్సులను ప్రారంభించేందుకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. భవిష్యత్తులో విద్యార్థినులు స్వయం ఉపాధి పొందేలా తర్ఫీదు ఇచ్చేందుకు కసరత్తు చేస్తున్నట్లు కేజీబీవీ జగిత్యాల జిల్లా ఇన్‌చార్జి అనుపమ తెలిపారు.

# యాదగిరిగుట్టకు పోటెత్తిన భక్తులు

**78 వేల మంది రాక.. నిత్యాదాయం రూ.80.11 లక్షలు**

**భక్తులకు ప్రసాద వితరణకు ఈవో రూ.3 లక్షల విరాళం..**

**సర్వీసులో ఉన్నంతకాలం నెలకు లక్ష అందజేస్తానని వెల్లడి**



యాదగిరిగుట్ట, జూన్ 15 (ఆంధ్రజ్యోతి): యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దివ్యక్షేత్రం భక్తజనంతో కోలాహలంగా మారింది. ఆదివారం సెలవు దినం కావడంతో ఇష్టదైవాలను దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ప్రత్యేక దర్శనాలకు 2 గంటలు, ధర్మ దర్శనాలకు 4 గంటల సమయం పట్టింది. ఇక సుప్రభాత సేవతో స్వామి అమ్మవారిని మేల్కొలిపిన అర్చకులు సంప్రదాయ రీతిలో నిత్య పూజలు నిర్వహించారు. గర్భాలయంలో స్వయంభువులకు అభిషేకం, అర్చనలు, ప్రాకార మండపంలో హోమం, నిత్య కల్యాణోత్సవ పర్వాలు వైభవంగా చేపట్టారుసుమారు 78వేల మంది భక్తులు క్షేత్ర దర్శనానికి తరలివచ్చారని.. వివిధ విభాగాల ద్వారా ఆలయ ఖజానాకు రూ.80,11,461ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో ఎస్.వెంకట్రావు తెలిపారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సీవీ భాస్కర్‌రెడ్డి కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. కాగా, భక్తులకు ఉచిత ప్రసాద వితరణ నిమిత్తం ఈవో వెంకట్రావు దంపతులు రూ.3లక్షల చెక్కును ఆలయ అనువంశిక ధర్మకర్త భాస్కరాయని నరసింహమూర్తి, డీఈవో భాస్కరశర్మకు అందజేశారు. తాను సర్వీసులో ఉన్నంతకాలం ప్రసాద వితరణకు ప్రతి నెలా రూ.లక్ష చెల్లిస్తానని ఈవో తెలిపారు.

# ఫిలిం అవార్డు జ్యూరీ సభ్యులు డిప్యూటీ సీఎం భట్టి నుండి మెమెంటో అందుకున్న మిర్యాలగూడ వాసి

**మిర్యాలగూడ జూన్ 15:-**

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణానికి చెందిన ప్రముఖ సీనియర్ జర్నలిస్టు, ఎఫ్టిసి రిటైర్డ్ జనరల్ మేనేజర్ వాకిటి మధుకు ఆదివారం హైదరాబాద్ హైటెక్ సిటీలో జరిగిన గద్దర్ అవార్డ్స్ లో బెస్ట్ జ్యూరీ మెంబర్ గా మెమెంటో, ప్రశంసా పత్రాలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట రోడ్డు భవనాల, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మెమెంటోను అందుకున్నారు. ఆయనకు ఉత్తమ జ్యూరీ సభ్యుడిగా ఫిలిం అవార్డు ఎంపికలో ఉత్తమ విధులు నిర్వహించినందుకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అభినందించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609